# దైవా కార్యక్రమాలు సమాజ శాంతికి దోహదం:ఎమ్మెల్యే మర్రి


ఎమ్మెల్యే కి స్వాగతం పలుకుతున్న నిర్వాహకులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 05 ప్రభాతవార్త:** దైవాధ్యాత్మిక కార్యక్రమాలు సమాజ శాంతికి దోహద పడుతాయని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని బిజినపల్లి మండలంలోని వట్టెం గ్రామంలోని శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయంలో ధ్వజస్తంభ పున: ప్రతిష్ఠ కార్యక్రమాలకు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి శుక్రవారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవా మార్గాన్ని అనుసరిస్తే కుటుంబంలో, సమాజంలో సుఖ సంతోషాలు విరజిల్లుతాయన్నారు. ఆధ్యాత్మికచింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఆలయ నిర్వాహకులు, అర్చకులు తదితరులు ఉన్నారు.


ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

### మారుతున్న రాజకీయ పరిణామాలపై

## జూపల్లి సమాలోచనలు..

**ఎంపీపీ మేఘారెడ్డి నివాసంలో జూపల్లి కృష్ణారావు ప్రత్యేక సమావేశం..**


మేఘారెడ్డి వర్గీయులతో జూపల్లి కృష్ణారావు

**వనపర్తి ప్రతినిధి, మే 04 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో రోజురోజుకి మారుతున్న రాజకీయ పరిణామాలపై శుక్రవారం మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీపీ మేఘారెడ్డి వర్గీయులతో సమాలోచనలు జరిపారు. శుక్రవారం ఆయన వనపర్తి పట్టణంలోని తిరుమల హిల్స్‌లో గల మేఘారెడ్డి నివాసంలో సమావేశం అయ్యారు. రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామాలపై వారు చర్చించుకున్నారు. ముఖ్యంగా వనపర్తి నియోజకవర్గ పరిధిలో మారుతున్న రాజకీయ పరిణామాలపై సుదీర్ఘ చర్చ చేశారు. బీఆర్ఎస్ పట్ల ప్రజల్లో నమ్మకం పోయిందని, ప్రజలు ప్రత్యామ్నాయం కోసం ఎదురుచూసునతన్నారని ఈ సందర్భంగా మనం ప్రజల్లో మమేకమవ్వడం పై ప్రత్యేక దృష్టి సారించాలనుకున్నారు. నివురు కప్పిన నిప్పులా ఉన్న అసమ్మతి ప్రజాప్రతినిధుల నాయకుల ప్రజల నాడికి అనుగుణంగా మనం వ్యవహరించాలని ప్రతినిత్యం ప్రజల్లో ఉంటేనే అది సాధ్యమవుతుందని వారు నిశ్చయించుకున్నారు. మరో 10రోజుల్లో తమ కార్యాచరణ రూపొందిస్తామని అప్పటివరకు పార్టీల ప్రస్తక్తి పక్కన పెడదామని వారు నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి, పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి, పెద్దమందడి మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు ఐ.సత్యారెడ్డి, కౌన్సిలర్ బ్రహ్మం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సతీష్, తిరుపతిరెడ్డి, నరేష్, తిరుపతి యాదవ్, మన్నెంకొండ, శివ యాదవ్, తదితరులు ఉన్నారు.

## టీబీజీలో ఘనంగా బుద్ధ జయంతి..


బుద్ధ జయంతిలో పాల్గొన్న కళాశాల బృందం, కౌన్సిలర్ సతీష్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 05 ప్రభాతవార్త :** జడ్చర్లలోని డా. బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని తెలంగాణ బొటానికల్ గార్డెన్‌లో బుద్ధ జయంతిని ఎన్ఎస్ఎస్ యూనిట్ 3 ఆధ్వర్యంగా ఘనంగా నిర్వహించారు. గౌతమ బుద్ధుని 2567వ జయంతిని పురస్కరించుకుని కళాశాలలో బొటానికల్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన బుద్ధ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. స్థానిక 3వ వార్డు కౌన్సిలర్ సతీష్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపల్ అప్పియ చిన్నమ్మ విగ్రహానికి పూలు సమర్పించి బౌద్ధమతం అంటే సద్బుద్ధి కలిగి ఉండటం, కోరికలు లేకుండా ఉండటం, ప్రకృతితో మమేకమై జీవించాలని బోధించారన్నారు. గార్డెన్ సమన్వయకర్త సదాశివయ్య మాట్లాడుతూ బుద్ధుడు రాజభోగాలను త్యజించి సన్యాసి జీవితాన్ని పొందడం ఆయన త్యాగనితికి నిదర్శనం అన్నారు. దానికి కారణం మనిషి ముసలితనం నుండి రోగం నుండి, మరణం నుండి తప్పించుకోవడము కుదరదని తెలిసి సన్యాసి జీవితం గడిపాడు.తరువాత బోధి వృక్షం కింద జ్ఞానోదయం పొందాడన్నారు. గార్డెన్‌లో బుద్ధ విగ్రహం ఏర్పాటు చేసిన కౌన్సిలర్ సతీష్‌ను ప్రిన్సిపల్ అప్పియ చిన్నమ్మ, అధ్యాపక బృందం ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.

## భారత్‌మాలాలు పెండింగ్ ఉన్న అవార్డుకు పేమెంట్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి


అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

**గద్వాల ప్రతినిధి, మే 05 ప్రభాతవార్త :** భారత్‌మాలలో పెండింగ్ ఉన్న అవార్డుకు పేమెంట్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తహసిల్దార్‌లకు ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశం హాలులో తహసిల్దార్‌లతో సమావేశమయ్యారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో ఇండ్ల స్థలాల కోసం సేకరించిన భూమికి సంబంధించి పట్టాలు పంపిణీ చేసారా లేదా, పట్టాలు పంపిణీ చేసి ఉంటే ఎంతమంది ఇండ్లు కట్టుకున్నారూ, లేదా తహసిల్దార్‌లు అందరు క్షేత్రస్థాయి పరిశీలన చేసి వివరాలు అందించాలని ఆదేశించారు. షాదీముబారక్, కళ్యాణలక్ష్మీపై వచ్చి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. షాదీముబారక్, కళ్యాణలక్ష్మి దరఖాస్తులు ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి, వాటిని పూర్తిగా విచారించి పరిష్కరించాలన్నారు. అన్ని మండలాలలో షాదీముబారక్, కళ్యాణలక్ష్మి డాక్యుమెంట్లపై ప్రతి సోమవారం విచారణ చేసి అన్ని డాక్యుమెంట్లు కరెక్ట్‌గా ఉంటే వెంటనే వాటిని పంపించాలని, సరిగా లేని డాక్యుమెంట్లను రిజెక్ట్ చేయాలని, పెండింగ్‌లో ఉంచరాదని తహసిల్దార్‌లకు ఆదేశించారు. ఓటుహక్కు నమోదు చేసుకున్న జాబితా ప్రకారం విచారించి ఓటర్ల జాబితా పూర్తి చేయాలన్నారు. ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పులు అంటే ఫారం 6,7,8 ప్రకారం చేయాలన్నారు. చనిపోయిన వారి వివరాలు, షిఫ్ట్ అయిన వారి వివరాలు స్థానికంగా విచారణ చేసి ఫార్మ్‌లో పొందుపరచాలన్నారు. 18 సంవత్సరాలు పూర్తయిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో నమోదు చేయించాలన్నారు. జాబితాలో మార్పులు, చేర్పులు చేసేటప్పుడు తప్పనిసరిగా ఫీల్డ్ వెరిఫికేషన్ చేయాలని తహసిల్దార్‌లకు ఆదేశించారు. సమావేశంలో ఆర్డీఓ రాములు, సూపరింటెండెంట్ రాజు, అన్ని మండలాల తహసిల్దార్‌లు అధికారులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు బ్యాంకర్లు కృషి చేయాలి

## నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**నారాయణపేట ప్రతినిధి, మే 05 ప్రభాతవార్త :** శుక్రవారం ఉదయం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన బ్యాంకర్ల జిల్లాస్థాయి, సమన్వయ సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా కల్పిస్తున్న వివిధ పథకాలను పొందడానికి దరఖాస్తు చేసుకునే ఔత్సాహికులను నిరుత్సాహ పరచకుండా రుణాలు అందించేందుకు బ్యాంకర్లు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఆదేశించారు. ప్రధానమంత్రి మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా 196 దరఖాస్తులు వివిధ బ్యాంకులకు రుణాలకై పంపించగా ఇప్పటివరకు కేవలం 34 మాత్రమే గ్రౌండింగ్ అయ్యాయని ఇది ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే లబ్ధిదారులతో లేదా సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి నివృత్తి చేసుకోవాలని ఈ ఆర్థిక సంవత్సరంలో లక్ష్యం మేరకు గ్రౌండింగ్ పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన వారందరికి ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి, జీవన్ సురక్ష భీమా చేయించాలని తద్వారా ఖాతాదారులకు మేలు చేసిన వారవుతారన్నారు. జిల్లాలో ఇప్పటివరకు గ్రోత్ రేట్ ఆశించిన స్థాయిలే లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. బూనీడు, గుండుమాల్‌లలో కొత్తగా బ్యాంక్ బ్రాంచ్‌లు పెట్టేందుకు ఆదేశించారు. జిల్లాలో మొత్తం 33 ఎటిఎంలు ఉన్నాయి. ఇంకా 2 ఎటిఎంలు పెంచనున్నారన్నారు. అవసరమైన చోట ఎటిఎంలు పెట్టడం లేదా ఉన్న ఎటిఎంలు రిలొకేషన్, అదేవిధంగా మద్దూరు, కోస్గి, నారాయణపేట, మరికల్‌లో ఎటిఎంలు ఏర్పాటు చేయాల్సిందిగా లీడ్ బ్యాంక్ మేనేజర్‌ను ఆదేశించారు. 2022,23 మూడవ త్రైమాసికం వరకు జిల్లాలో 59.89 శాతం రుణాలు మంజూరు చేసినట్లు లీడ్ బ్యాంక్ మేనేజర్ వివరించారు. ఇందులో గృహరుణాలు అత్యధికంగా 103.78 శాతం గ్రౌండింగ్ చేసినట్లు తెలిపారు. ఆర్థికంగా ఎలా ఉండాలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతినెల 3వ శుక్రవారం అన్ని గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంక్ బ్రాంచిలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. బ్యాంకులలోనే కాకుండా గ్రామాలలో కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.


బ్యాంకు అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

ఎస్‌హెచ్‌జి మహిళలకు బ్యూటీ పార్లర్, ట్రైనింగ్ సెంటర్‌లను ప్రారంభించాలని మద్దూరు, నారాయణపేట, మక్తల్, మాగనూర్‌లలో ఏర్పాటు చేయాలని డిఆర్‌డిఓను ఆదేశించారు. రైతుబంధు డబ్బులను రుణాలలో కట్ చేసుకోవద్దని బ్యాంకర్లకు సూచించారు. రైతులు ఎవరైనా రుణాలు తీసుకొని కట్టని వాళ్లు ఉంటే వారి పేర్లను వ్యవసాయ అధికారులకు అందించాలని సూచించారు. డైరీ, చేపల పెంపకాలకు రుణాలు అందించాలన్నారు. ఉన్నత విద్యకై వెళ్లే వారికి, గృహ నిర్మాణ, వ్యక్తిగత రుణాలు మంజూరు చేయకపోవడం ఆశించిన స్థాయిలో లేదని అసహనం వ్యక్తం చేశారు. ప్రతి గ్రామంలో ఇంటర్ పూర్తయిన వారి వివరాలు సేకరించాలని డిపిఓకు సూచించారు. పిఎంఇజిపి, ముద్ర కిం అర్హులైన వారికి రుణాన్ని మంజూరు చేయాలన్నారు. సమావేశంలో నాబార్డు డిడిఎం షణ్ముఖచారి, ఆర్‌బిఐ ఎల్డిఓ విభవ్‌వ్యాస్, లీడ్‌బ్యాంక్ మేనేజర్ విజయ్‌కుమార్, ఎస్‌బిఐ, ఎపిజివిబి, యుబిఐ, ఐఓబి, డిసిసిబి బ్యాంకు రీజినల్ మేనేజర్లు, బ్యాంక్ మేనేజర్లు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట బిజెపి శ్రేణుల నిరసన..!

## బజరంగ్‌దళ్‌ను పిఎఫ్‌ఐతో కూల్చడంపై మండిపాటు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 05 ప్రభాతవార్త :** శుక్రవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు కర్ణాటక ఎన్నికల్లో గెలిస్తే భజరంగ్‌దళ్‌ని నిషేధం చేస్తామంటూ కాంగ్రెస్ మేనిఫెస్టోలో చేర్చడంపై నిరసిస్తూ కార్యక్రమం మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు ధర్నా చేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు వీరబ్రహ్మాచారి మాట్లాడుతూ జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు ఖర్గే భజరంగ్‌దళ్‌ను. ఎఎఫ్ఐని పోల్చడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. పిఎఫ్ఐ అనే సంస్థ పూర్తిగా ఉగ్రవాదానికి సంబంధించినటువంటి సంస్థ భజరంగ్‌దళ్ అనే సంస్థ హిందూధర్మానికి పరిరక్షణ కట్టుబడినటువంటి సంస్థ ఇప్పటివరకు కూడా ఎటువంటి సంఘ వ్యతిరేక కార్యక్రమాలు పాల్పడుతున్నట్లు ఇక్కడ జరగలేదు. కేవలం ముస్లిం ఓట్లను కైవసం చేసుకోవాలని ఉద్దేశంతో ఏ రకంగా మేనిఫెస్టోలో భజరంగ్‌దళ్‌ను నిషేధించడం భారతీయ జనతా పార్టీ తీవ్రంగా పరిగణిస్తుందని పేర్కొన్నారు. ఖర్గేకు కాంగ్రెస్ పార్టీ విధానాలను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ కార్యాలయం ముందు అనేకమంది బిజెపి కార్యకర్తలు నిరసన తెలియజేస్తుంటే టిఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్‌ను సమర్థించుకున్నటువంటి విధంగా పోలీసులు అధ్యక్షులను, కార్యకర్తలను అరెస్టు చేయడానికి ప్రయత్నం చేయండి ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని తెలియజేయమని తెలియజేస్తున్నాం కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణవర్ధన్‌రెడ్డి, సత్యం, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా యువమోర్చా అధ్యక్షుడు కిరణ్‌కుమార్‌రెడ్డి,సీనియర్ నాయకుడు బురుజు రాజేందర్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ అంజయ్య, నగర అధ్యక్షుడు నారాయణ యాదవ్, ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్‌గౌడ్, సుబ్రహ్మణ్యం, శివనాయక్, కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.


కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న బిజెపి శ్రేణులు

# అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూం ఇండ్ల కేటాయించాం...



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

**కల్వకుర్తి, మే 05 ప్రభాతవార్త:** పేద ప్రజల సొంతింటి కలను సీఎం కేసీఆర్ నేరవేరా్చరని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని పార్థసారథి ఫంక్షన్‌హాల్‌లో ఆర్డీఓ రాజేష్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల కేటాయింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కల్వకుర్తి పట్టణంలో 240 డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం చేపట్టామని ఆయన పేర్కొన్నారు. పారదర్శకంగా ఇండ్ల కేటాయింపులు చేపట్టామని, నిజమైన లబ్ధిదారులకు మాత్రమే ఇల్లు అందేలా చూశామన్నారు. అర్హులైన వారికి మాత్రమే ఇండ్లను కేటాయించామని, స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో క్రింది స్థాయి నుంచి అర్హులైన లబ్ధిదారులను గుర్తించారని ఆయన పేర్కొన్నారు. కల్వకుర్తిలో డబుల్ బెడ్‌రూం ఇండ్ల లక్కి డిప్‌లో ఇల్లు రాని వారికి ప్రభుత్వం తరుపు నుంచి రూ.3లక్షల సహాయం అందజేస్తుందన్నారు. సొంత జాగాలో ఇండ్లు నిర్మించుకునే వారు డబుల్ బెడ్‌రూం లబ్ధిదారులు పరిగణించబడుతారన్నారు. కల్వకుర్తిలో డబుల్ బెడ్‌రూం ఇండ్ల కొరకు సుమారు 700 మందికి పైగా ధరఖాస్తులు చేసుకున్నారని, మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, కల్వకుర్తి ఆర్డీఓ రాజేష్‌కుమార్, తహసీల్దార్ రాంరెడ్డిల సమక్షంలో లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా చేపట్టారు. అందులో 592 మందిని లబ్ధిదారులను గుర్తించగా, 240 మంది లక్కి డిప్ ద్వారా ఇండ్లను కేటాయించామని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ షాహేద్, పీఎసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి, ఎంపీపీ సామ మనోహర చెన్నకేశవ, వైస్ ఎంపీపీ కొండూర్ గోవర్ధన్, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# రోగుల వివరాలు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి

**నారాయణపేట ప్రతినిధి, మే 05 ప్రభాతవార్త :** జిల్లాను ఆరోగ్య జిల్లాగా మార్చడానికి డాక్టర్‌ల పాత్ర చాలా ముఖ్యమైనదని ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్‌లతో సాయంత్రం నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష డాక్టర్‌లతో మాట్లాడారు. 9 గం.ల నుండి 4 గం.ల వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉండాలని వచ్చే రోగుల వివరాలు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. ఆసుపత్రిలో ఉన్న ఎన్ని రకాల మందులు ఉన్నాయి వాటి వివరాలు తమకు తెలుసుండాలన్నారు. గర్బిణీ, బాలింతలు, ఎఎంసి చెకప్‌కు వచ్చే వారి వివరాలు రిజిస్టర్‌లో నమోదు చేసుకుని యాప్ కెసిఆర్ కిట్‌లో నమోదు చేయాలని ప్రతినెల ఎఎంసి చెకప్‌కి ఏ ఆసుపత్రికి వెళ్తున్నారని విషయాన్ని ఆశల ద్వారా తెలుసుకుని నమోదు చేయాలన్నారు. ఫ్రీడే డ్రైడేగా నిర్వహించి డ్రైడే రోజు ఆశ వర్కర్లతో కలిసి 40 నుండి 50 కుటుంబాలలో నిర్వహించాలని సూచించారు. గర్బిణీ బాలింతలు మొదటి రెండవ చెకప్‌లు సబ్ సెంటర్‌లో చెకప్ చేయలని అనంతరం జిల్లా ఆసుపత్రికి 102 వాహనంలో జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్లాలన్నారు. చెకప్‌కువచ్చే బాలింతలకు తప్పనిసరిగా ఆహారాన్ని అందించాలన్నారు. ఎనిమియా పరీక్షలు నిర్వహించాలన్నారు. గర్బిణీ, బాలింతలు హిమోగ్లోబిన్ చెక్ చేయాలని, గర్బిణీల వివరాలు తమకు తెలిసి ఉండేలా వారి ప్రసవ తేదీని ఆశాలకు తెలియజేసి ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం అయ్యేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రసవం అనంతరం వారానికి ఒక్కసారి గర్బినీ ఆరోగ్య పరిస్థితి చెకప్ చేస్తూ ఉండాలన్నారు. ఆర్‌బిఎస్‌కె డాక్టర్‌లు, స్కూల్‌లు విజిట్ చేస్తారు. వారు రోజుకు 130 నుండి 150 మంది విద్యార్థులకు చెకప్ చేస్తారు. ఆ విద్యార్థికి వారు అందించిన చికిత్సను తెలుసుకుని వారికి అవసరమైన వైద్యాన్ని అందించాలన్నారు. వారికి ఇంకా మెరుగైన వైద్యం అవసరమైతే జిల్లా ఆసుపత్రి తదనంతరం హైద్రాబాద్‌కు తీసుకెళ్లాలన్నారు. ఎన్‌సిడి (నాన్ కమినికేబ్లె డిసీజ్) దేగా ఒకరోజు ఆసుపత్రిలో నిర్వహించాలన్నారు. గ్రామంలో ఎంతమందికి బిపి, షుగర్, కిడ్ని సంబంధిత వ్యాధి,క్యాన్సర్, అల్సర్స్ వ్యాధులతో బాధపడుతున్న వారి వివరాలు ఉండాలన్నారు. వారికి ఎలాంటి ఆహారం తీసుకోవాలి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు వారికి వివరించాలన్నారు. ప్రతి బుధవారం 10 గం.లకు అంగన్‌వాడి కేంద్రాలలో శ్యాం, మ్యాం, హెనిమియా, పిల్లల తల్లిదండ్రులతో సమావేశంలో పాల్గొనాలనానరు. వారు పాటించాల్సిన ఆరోగ్యకరమైన విషయాలు తెలియజేయాలన్నారు. హెల్త్ అండ్ న్యూట్రీషన్ కమిటి నిర్వహించే సమావేశాలలో పాల్గొని గ్రామంలో చేయవలసిన పారిశుద్ధ్య కార్యక్రమాలు కమిటీలో తెలపాలన్నారు. ఆసుపత్రులలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని తమ పరిధిలో ఉన్నవారు ఎలాంటి ఇబ్బందులకు గురిచేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. శైలజ, సౌభాగ్య లక్ష్మి, పిఓ ఎన్‌సిడి, బిక్షపతి ప్రోగ్రాం ఆఫీసర్, డాక్టర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీహర్ష


సమావేశానికి హాజరైన డాక్టర్లు

## నేడు పాలమూరు మంత్రి కెటిఆర్ రాక..!

**అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఐటి టవర్**

**శిల్పారామం ప్రారంభోత్సవం**

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 05 ప్రభాతవార్త :** పాలమూరుకు పురపాలక, ఐటిశాఖ మంత్రి కె. తారకరామారావు శనివారం రానున్నారు. దివిటిపల్లి సమీపంలో నిర్మించిన ఐటి టవర్ భవనాన్ని ప్రారంభించనున్నారు. పాలమూరు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, ఇక్కడి యువతకు విద్యతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించాలని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఐటి టవర్ భవనాన్ని మంత్రి కెటిఆర్ చేతుల మీదుగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి ప్రారంభించనున్నారు. దీంతోపాటు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ట్యాంక్‌బండ్ వద్ద హైదరాబాద్ తరహాలో నిర్మించిన శిల్పారామాన్ని మంచి ప్రారంభించనున్నారు. అనంతరం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ట్యాంక్ బండ్ వద్ద మహబూబ్‌నగర్ మినిట్యాంక్ బండ్, నెక్లెస్‌రోడ్, ఐలాండ్ పనులను పరిశీలించనున్నారు. వీటితోపాటు పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేయనున్నారు. మంత్రి కెటిఆర్ పర్యటన సందర్భంగా కలెక్టర్ జి.రవినాయక్, ఎస్పీ నరసింహ, ఏర్పాట్లను పరిశీలించారు. పకడ్బందీ బందోబస్తు చర్యలు చేపట్టారు.

## కూతురు మెడలో తాళి..మృత్యువు ఒడిలోకి తల్లి..

**రోడ్డు ప్రమాదంలో పెళ్లి కూతురు తల్లి మృతి..పెళ్లింట విషాదం..**


రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పెళ్లి కూతురు తల్లి లక్ష్మీ


తల్లి మృతదేహం దగ్గర విలపిస్తున్న పెళ్లి కూతురు

**కొత్తకోట, మే04 ప్రభాతవార్త:** కూతురు పెళ్లి ఘనంగా నిర్వహించి తిరుగు ప్రయాణంలో ఇంటికి వస్తూ రోడ్డు ప్రమాదానికి గురై పెళ్లి కూతురు తల్లి మృత్యువు ఒడిలోకి చేరిన ఘటన వనపరినత జిల్లా కొత్తకోట మండలంలో చోటుచేసుకుంది. బంధువులు తెలిపిన సమాచారం మేరకు కొత్తకోట పట్టణానికి చెందిన సూగూరు గోపి లక్ష్మీ దంపతుల మొదటి కుమార్తె హారిక ను వీపనగండ్ల మండల గోపల్‌దిన్నె గ్రామానికి చెందిన దయాకర్ తో శుక్రవారం పెబ్బేరు మండల కేంద్రంలో వివాహం జరిపించారు. పెళ్లి అనంతరం పెబ్బేరు నుండి కొత్తకోట కు తిరిగి వస్తుండగా 44వ జాతీయ రహదారి నాటవెల్లి సమీపంలో ద్విచక్ర వాహనం పై నుండి పెళ్లి కూతురు తల్లి లక్ష్మీ (40) కిందపడడంతో తలకు బలమైన గాయమై అక్కడిక్కడే మృతి చెందింది. కూతురు వివాహాన్ని జరిపించిన గంట వ్యవధిలోనే తల్లి మృతి చెందడం పెళ్లింట విషాదఛాయలు అలముకున్నాయి. మృతురాలికి ఇద్దరు కుతుళ్లు, కుమారుడు ఉన్నారు. కూతురు మెడలో తాళి పడిన గంట వ్యవధిలోనే మృత్యువు ఒడిలోకి తల్లి వెళ్లడం బంధువులు, కొత్తకోట పట్టణంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

వార్త విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దినపత్రిక వార్తలో వివిధ మండలాలకు పనిచేయుటకు విలేకర్లు కావలెను.

విలేకరులు కావాల్సిన ప్రాంతాలు

వనపర్తి జిల్లా :
పాన్‌గల్, ఖిల్లాఘనపురం, ఆత్మకూర్ , కొత్తకోట, చిన్నంబావి,పెబ్బేర్,
పెబ్బేర్ రూరల్, మదనాపురం, గోపాల్‌పేట, రేవల్లి

అర్హత : ఇంటర్, డిగ్రీ తెలుగు భాషపై పట్టు, సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలి.

ఇంటర్వ్యూ తేదీ:
తేదీ: 6.05.2023 (శనివారం) ఉదయం 11 గం.కు
వనపర్తి వార్త కార్యాలయం నందు
ఇంటర్వ్యూకు హాజరు కాగలరు.

సెల్: 9948271112,7702532903

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: కొండాపూర్ సర్పంచ్

**గండీడ్,మే 05 ప్రభాతవార్త :** రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కొండాపూర్ సర్పంచ్ శ్రీనివాస్ అన్నారు. కొండాపూర్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయ్యాక ముఖ్యమంత్రి కెసిఆర్ రైతుల కష్టాలను తెలంగాణ ఉద్యమ సమయంలో స్వయంగా చూసి చలించిపోయారని,అందుకే నేడు రైతులను అన్నివిధాలా ఆదుకుంటున్నారని అన్నారు. రైతుబంధు,రైతుభీమా, రైతు పండించిన పంలకు గిట్టుబాటు ధర రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడం వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం కల్పిస్తోందని సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో కొండాపురం ఎంపిటిసి బాలకిష్టయ్య, బాలమ్మ, గ్రామ గండీడ్ మండల ఎంపిడిఓ ఉపేందర్‌రెడ్డి,ఎపిఓ హరిచంద్ర,ఐకెపి మంగమ్మ,మేఘమాల,గ్రామవార్డుమెంబర్ చెన్నారం దస్తయ్య, కో ఆప్షన్ మెంబర్స్ ఆర్.గోపాల్, కె.మైబు,ఇతరనాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్

## డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం..

**వనపర్తి టౌన్,మే 05 ప్రభాతవార్త:** అచల భారతీయ విద్యార్థి పరిషత్ వనపర్తి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళా శాల (మెన్స్)లో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏబీవీపీ విద్యార్థుల కోసమే కాదు, దేశం కోసం, సమాజం కోసం కూడా పని చేసునతందని అన్నారు. సమాజంలో ఉన్న ప్రజలు రక్తదానం చేయాలని, ఎంతో మంది రక్తం తక్కువగా ఉన్న వారిని ఆదుకోవాలని, చాలా చోట్ల రక్తం దొరకక చాలా మంది వారా జీవితాన్ని కోల్పోతున్నారని అన్నారు. కావున అందరం రక్తదానం చేసి ప్రజలను కాపాడాల్సిన బాధ్యత మనందరి పై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, అరవింద్, పవన్, శ్రీకాంత్, శేఖర్, కేదర్‌నాథ్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.



రక్తదానంలో పాల్గొన్న ప్రభుత్వ కళాశాల విద్యార్థులు

## కార్మికుల హక్కుల సాధనకై పోరాటాలకు సిద్ధం కావాలి..

**సీపీఎం జిల్లా నాయకులు బి.వెంకటేష్**

**అమరచింత,మే 04 ప్రభాతవార్త:** కార్మికుల పోరాటాల వల్ల 8గంటల పని దినాలు సాధించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికు ల హక్కులను పూర్తిగా హరిస్తున్నా యని, కార్మికుల హక్కుల సాధనకై పోరాటాలకు సిద్ధం కావాలని సీఎ ీఎం జిల్లా నాయకులు బి.వెంకటేష్ కార్మికులకు పిలుపునిచ్చారు. శుక్ర వారం అమరచింత మండల పరిధి లోని కొంకనోనిపల్లి గ్రామంలో సీపీ ఎం పార్టీ ఆధ్వర్యంలో మేడే దినో త్సవం సందర్భంగా జెండా ఆవిష్క రణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వా లని, సుప్రీం కోర్టు తీర్పు చెప్పిన కేంద్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని దేశంలో ఉన్న ప్రభుత్వ సంస్థలను కార్పోరేట్ సంస్థలకు అప్పజెప్పడం దుర్మార్గమని అన్నారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని, నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25వేల చొప్పున ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులు సాధించుటకై కార్మికులు ఐక్యంగా ఉండి పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు మహేష్, తరుణ్, మొగిలిన్న, వెంకటేష్, అంజి, రాము, మల్లేష్ తదితరులు ఉన్నారు.

## పేద కుటుంబాలకు అండగా కళ్యాణలక్ష్మి పథకం

**69 మందికి కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన అధికారులు**

**ఇటిక్యాల,మే 05 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి పథకం పేద కుటుంబాలకు అండగా ఉండి భరోసా కల్పిస్తుందని తహసిల్దార్ సుబ్రహ్మణ్యం, ఎంపిడిఓ రాఘవ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశపు హాల్‌లో 69 మంది మహిళా లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను తహసిల్దార్ సుబ్రహ్మణ్యం, ఎంపిడిఓ రాఘవ, సర్పంచ్‌లు, ఎంపిటిసిల ఆధ్వర్యంలో వారికి పంపిణీ చేశారు. ఈసందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ పథకం నిరుపేద మహిళ కుటుంబాలకు అండగా ఉంటూ భరోసా కల్పిస్తుందని ఈ పథకం వల్ల ఎంతోమంది నిరుపేద కుటుంబాల మహిళలకు వివాహాలు జరిపిస్తున్నారని గుర్తుచేశారు.ఆర్ఐలు సుదర్శన్‌రెడ్డి,ప్రశాంతిగౌడ్,జూనియర్‌అసిస్టెంట్ శోభారాణి, సర్పంచ్‌లు జయచంద్రరెడ్డి,గోవర్ధన్‌రెడ్డి,మధునాయుడు,ఏసన్న,ఈరన్న, సుంకన్న,ఎర్రన్న, ఎంపిటిసిలు యుగంధర్‌రెడ్డి,సుధాకర్‌రెడ్డి,వెంకటన్న,దానం,హుస్సేన్,సయ్యద్ పాల్గొన్నారు.



కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న అధికారులు

## ప్రభుత్వ కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

**సాసనూల్‌లో కంటి వెలుగును ప్రారంభించిన ఎంపిపి స్నేహ శ్రీధర్‌రెడ్డి**

**ఇటిక్యాల,మే 05 ప్రభాతవార్త :** ప్రభుత్వం గ్రామాలలో అమలు చేస్తున్న ఉచిత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్విని యోగం చేసుకోవాలని ఎంపిపి స్నే హ శ్రీధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సాసనూల్ గ్రా మంలో ప్రభుత్వం నిర్వహించే ఉచి త కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థా నిక సర్పంచ్ మల్లన్నతో కలిసి ఎం పిపి స్నేహ శ్రీధర్‌రెడ్డి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ అంధత్వం లేని రాష్ట్రంగా తయారు చేసేందు కు గ్రామీణ ప్రాంతాలలోనే కంటి చూపుతో ఇబ్బందులు పడుతున్న వారిని గుర్తించి వారికి ఉచితంగా కళ్లద్దాలు, శస్త్ర చికిత్సలు నిర్వ హించేందుకు ప్రభుత్వ నిర్ణయం తీసుకుందని 18 ఏళ్లు పైబడిన వారందరు ప్రతిఒక్కరు కంటి వెలు గును సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. సర్పంచ్ మల్లన్న, కంటి వెలు గు డా.నవీన్,సి బ్బంది,హెల్త్ సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు,ఎఎన్ఎం జానమ్మ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## భీమా చెక్కును అందజేసిన ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

**నారాయణపేట ప్రతినిధి,మే 05 ప్రభాతవార్త :** కోయిల్‌కొండ మండలంలోని కొత్లాబాద్ గ్రామానికి చెందిన గొల్లవెంకటయ్య ప్రమాదవశాత్తు చనిపోయిన భారాసాకార్యకర్తకు సంబంధించి పార్టీ తరపున మంజూరైన రెండు లక్షల చెక్కును వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి,నియోజకవర్గ కన్వీనర్ రవిందర్‌రెడ్డిలు అందజేశారు. పార్టీకోసం పనిచేసే కార్యకర్తలకు తమ పార్టీ ఎల్లప్పుడు అండదండలు ఉంటాయని ప్రమాదవశాత్తు చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర షూటింగ్ క్రీడలు ప్రారంభించిన తహసిల్దార్, సిఐ

**నారాయణపేట ప్రతినిధి,మే 05 ప్రభాతవార్త :** షూటింగ్ క్రీడలు నిర్వహిస్తున్న జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తాన్‌సింగ్, బి. గోపాలంను అభినందిస్తూ, యువతీ, యువకులకు క్రీడల వలన బంగారు భవిష్యత్తు ఉంటుందని స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలలో రెండు శాతం రిజర్వేషన్ ఉంటుందని, కావున అందరు క్రీడలలో రాణించాలని క్రీడల వలన మానసిక ఉల్లాసము సమాజంలో గౌరవం ఉంటుందని రాష్ట్రం నుంచి 20 జిల్లాల క్రీడాకారులు రాష్ట్రస్థాయి ఎంపికలో పాల్గొననున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ ఐలయ్య మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన మక్తల్‌లో షూటింగ్ బాల్ క్రీడలను నిర్వహించడం చాలా సంతోషమని ఈ ప్రాంతం నుండి ఇద్దరు తిలక్‌సింగ్, ఇందర్‌సింగ్ ఆసియా షూటింగ్ బాల్ క్రీడల్లో పాల్గొని బంగారు పతకం సాధించారని, అలాగే జాతీయ స్థాయిలో శ్రీలత, సునిత, లక్ష్మి, మల్లీశ్వరి, వైష్ణవిలు పాల్గొన్నారు. మక్తల్ ప్రాంతంలో క్రీడాకారులకు కొదవలేదని ఆయన తెలిపారు. బి.గోపాలం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆదేశాల మేరకు రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ ఎంపికలను నిర్వహిస్తున్నందుకు ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్య ఆంజనేయులు, అంజయ్యచారి, గూరకొండ శ్రీనివాసులు, సురెందర్, జిల్లాల షూటింగ్ బాల్ అధ్యక్ష, కార్యదర్శులు రాజయ్య, యాదయ్య, అనిల్, నవీన్‌కుమార్,పవన్, కృష్ణయ్య పాల్గొన్నారు. పీఈటీలు విష్ణువర్ధన్, రూప, అమ్రేష్, రమేష్, జగదీష్, అలీషేర్, షబానా, శ్రీలత, మంజునాథ్, అబ్దుల్ రవూఫ్, 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.



## మన్యంకొండలో ముగిసిన లక్ష్మీనరసింహ్మాస్వామి బ్రహ్మోత్సవాలు

**- వైభవంగా వసంతోత్సవం,అవభృతస్నానం**

దేవరకద్ర,మే 05 ప్రభాతవార్త: మన్యంకొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానం అనుబంద దేవాలమైన శ్రీ లక్ష్మీ నరసింహ్మాస్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా ముగిసాయి. ఈ నెల 3న స్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి.ప్రతి ఏడాది దిగువ కొండ రాయచూర్ అంతరాష్ట్ర రహదారి పక్కన కొలువుదీరిన స్వామి వారి బ్రహ్మోత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.అందులో భాగంగానే ఈ ఏడాది కూడ స్వామి వారి బ్రహ్మోత్సవాలను కన్నులపండువలా నిర్వహించారు. సాంప్రదాయరీతిలో ఈ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజు పలు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ ఉత్సవాలకు జిల్లా నలుమూలల నుండి భక్తులు స్వామి వారి దర్శనానికి అధిక సంఖ్యలో తరలివచ్చారు.

**వైభవంగా వసంతోత్సవం..**

శ్రీ లక్ష్మీ నరసింహ్మాస్వామి ఉత్సవాలలోని చివరిరోజు స్వామి వారి సన్నిధిలో వసంతోత్సవం పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.అలాగే అవభృతస్నానం పూజా కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. ఈకార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మయ్య,పాలకమండలి సభ్యులు,పర్యవేక్షకుడు నిత్యానందచారి,సిబ్బంది సుదర్శన్,నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు. స్వామివారి ఉత్సవాలలో భాగంగా స్వామివారిని వివిధ రకాల పూలు,ఆభరణాలతో సర్వాంగసుందరంగా ముస్తాబుచేశారు.అలాగే దేవస్థానాన్ని రంగురంగుల విధ్యుత్‌బల్బులతో శోభాయమానంగా అలంకరించారు.



వసంతోత్సవానికి వెళ్తున్న పురోహితులు



లక్ష్మీనరసింహ్మాస్వామి వారికి హారతి ఇస్తున్న అళహరి రామకృష్ణ

## రైతులు మద్దతు ధరను పొందాలి:సింగిల్‌విండో చైర్మన్

**మల్దకల్,మే 05 ప్రభాతవార్త :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి రైతులు ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని సింగిల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో శుక్రవారం రైతు సంబరాల దగ్గర ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రానికి ముఖ్య అతిథిగా ఎంపిపి రాజారెడ్డి హాజరై వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఎంపిపి రాజారెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ తిమ్మారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సారథ్యంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రైతులు పండించిన ప్రతిగింజ ప్రభుత్వం కొంటుదని రైతులు ఆందోళన చెందొద్దని తడిసిన ధాన్యం కూడా ప్రభుత్వం కొంటుందని ఆయన తెలిపారు. రైతులు పండించిన మొక్కజొన్న ఏ గ్రేడ్ 1962, వరిధాన్యం ఏ గ్రేడ్ 2040 మద్దతు ధరను పొందాలని అన్నారు. 17 శాతంకంటే ఎక్కువ తేమ ఉండకూడదని అన్నారు. రైతులు భూమి పట్టాపాస్ బుక్, ఆదార్‌కార్డు, బ్యాంకు ఖాతాలను జిరాక్స్ తీసుకుని కొనుగోలు కేంద్రాలకు రావాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో సర్పంచ్ యాకోబు, వైస్ ఎంపిపి పెద్ద వీరన్న,సింగిల్ విండో వైస్ చైర్మన్ కె. విష్ణు, వ్యవసాయశాఖ అధికారి కె. రాజశేఖర్, డిఎం భాస్కర్‌రెడ్డి,సీఈఓ కిరణ్‌కుమార్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటన్న, ఎంపిటిసిలు బి. గోపాల్‌రెడ్డి,రాజు, సర్పంచ్‌లు ప్రతాప్, శివరాంరెడ్డి, ఆంజనేయులు, ఉపసర్పంచ్ సికిన మల్దకల్, మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్‌రెడ్డి, టిఆర్ఎస్ డైనమిక్ లీడర్ పెద్దపల్లి అజయ్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు తూమ్ కృష్ణారెడ్డి, మధు, నరెందర్, నాగర్‌దొడ్డి రాజు, వ్యవసాయ శాఖ కార్యాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రజా ప్రతినిధులు

## దేవరకద్రలో ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

**దేవరకద్ర,మే 05 ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోలుకేంద్రాలకు రైతులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని తీసుకరావాలని జిల్లా వ్యవసాయాధికారి జి.వెంకటేష్ సూచించారు. దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌లో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు సూచనలు, సలహాలను అందజేశారు. నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని తీసుకచ్చి రైతులు కనీస మద్దతుధర పొందాలన్నారు.మండలంలో దాదాపు 10 ధాన్యాన్ని తూర్పారబట్టే మిషన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.తూర్పారబట్టిన తర్వాతనే ధాన్యాన్ని రైతులు విక్రయించాలన్నారు.ఈ విషయంలో రైతులు అధికారులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రాజేందర్ అగర్వాల్,వ్యవసాయ విస్తరణ అధికారి,సోసైటి సభ్యులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



దేవరకద్రలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి

## వంటావార్పు కార్యక్రమానికి ఆర్థిక సహాయం చేసిన జడ్పీటిసి

**మూసాపేట,మే 05 ప్రభాతవార్త :** మూసాపేట మండల కేంద్రంలోని గత ఎనిమిది రోజులుగా సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె దగ్గరకు శుక్రవారం జడ్పీటిసి ఇంద్రయ్యసాగర్ మద్దతు ప్రకటించి శనివారం జరగబోయే వంటావార్పు కార్యక్రమానికి రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఇంద్రయ్యసాగర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రాకముందు రెండు,మూడు గ్రామాలకు ఒక పంచాయతీ కార్యదర్శి ఉండేవాడని చాలా ఇబ్బందులు పడేవారని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక గ్రామాల అభివృద్ధి కోసం ప్రతి గ్రామానికి ఒక పంచాయతీ కార్యదర్శిని ఏర్పాటు చేశారని తెలిపారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మె చేయడం వల్ల గ్రామాల్లో అభివృద్ధి నిలిచిపోయిందని మీ సమస్యను పరిష్కరించడానికి వెంటనే స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తానని సమస్య పరిష్కారం అయ్యే విధంగా చూస్తామని తెలిపారు. ఈ ప్రభుత్వం చాలా మనసున్న ప్రభుత్వమని తప్పకుండా మీ సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. కార్యక్రమంలో సురేష్, మహెందర్, రాఘవేందర్, వెంకటమ్మ, అనిత, ప్రత్యూష, అచల్, కార్తీక్ పాల్గొన్నారు.



వంటావార్పు కార్యక్రమానికి ఆర్థిక సహాయం చేసిన జడ్పీటిసి

## ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై బీఎస్పీ పార్టీ వైఖరి ఏంటో చెప్పాలి..

**మాదిగ, ఉపకులాల చిరకాల ఆకాంక్ష వర్గీకరణకు మాయావతి సానుకూల నిర్ణయం తీసుకోవాలి..**

**వనపర్తి టౌన్,మే 04 ప్రభాతవార్త:** ఈనెల 7న జరగనున్న తెలంగాణ భరోసా సభకు హైదరాబాద్ వస్తున్న బీఎస్పీ అధినేత్రి మాయావతి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పట్ల తమ స్పష్టమైన వైఖరి తెలపాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ రాజనగరం రాజేష్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఉమ్మడి రిజర్వేషన్ల విధానంతో ఎస్సీల్లో మెజార్టీ జనాబా కలిగిన కులాలకు అన్యాయం జరుగుతుంటే సామాజిక న్యాయమైన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ డిమాండ్ పట్ల ఎస్సీల పార్టీ, బహుజనుల పార్టీ అని చెప్పుకునే బీఎస్పీ వర్గీకరణ పై తమ స్పష్టమైన వైఖరిని చెప్పకపోవడం విడ్డూరమని అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకై మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో గత 29ఏళ్లుగా సుదీర్ఘ ఉద్యమం నడుస్తుందని అన్నారు. ఒకపక్క అని రాజకీయ పార్టీలు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్‌తో పాటు అన్ని రాజకీయ పార్టీలు, సంఘాలు వర్గీకరణ జరగాల్సిందేనని ఉద్యమానికి మద్దతు తెలియజేస్తూ వారి ఎన్నికల మేనిఫెస్టోలో వర్గీకరణ పెట్టి మద్దతిస్తుంటే బీఎస్పీ మాత్రం తమ అభిప్రాయాన్ని వెల్లడించకుండా మూసా ధోరణి పాటిస్తుందని అన్నారు. తెలంగాణ భరోసా సభలోనైనా ఎస్సీ వర్గీకరణ కు సానుకూలంగా మాయావతి నిర్ణయాన్ని ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. వర్గీకరణకు మద్దతు ఇవ్వని ఏ పార్టీని మాదిగలు విశ్వసించరని, వర్గీకరణను వ్యతిరేకించే ఏ పార్టీకైనా మాదిగలు. ఉపకులాల ప్రజల ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని, వారికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొమ్ము చెన్నకేశవులు, మామిడిమాడ రాములు మాదిగ, సోలీపూర్ శ్యామ్ మాదిగ, ఘణపురం రమేష్ మాదిగ, శేషన్న మాదిగ, బాలు మాదిగ, సత్యనారాయణ మాదిగ, పానుగంటి యాదన్న మాదిగ, కొండన్న మాదిగ, రాములు మాదిగ, ఆంజనేయులు మాదిగ, కురుమయ్య మాదిగ, కందూరు రాములు మాదిగ తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాజనగరం రాజేష్ మాదిగ

## ఉచిత కంటి వెలుగు శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి..

**అమరచింత,మే 04 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అమరచింత మున్సిపల్ చైర్‌పర్సెన్ వి.మంగమ్మ కోరారు. శుక్రవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని 8వ వార్డులో జీపీఎస్ పాఠశాల దగ్గర ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని,దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని కంటి వెలుగు పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడం గొప్పవరమని ఆమె అన్నారు. ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేసుకొని ఉచితంగా అద్దాలు పంపిణీ చేస్తున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మహ్మద్ ఖాజ, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సెన్

## ఘనంగా బుద్ధ జయంతి..

**వనపర్తి టౌన్,మే 04 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎకో పార్కులో గల బుద్ధుని విగ్రహానికి పూలమాల వేసి 2585వ జయంతిని టీజేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా వాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ మాట్లాడుతూ వైశాఖ పౌర్ణమి బౌద్ధులకు విశేషమైన రోజు, బుద్ధుడు పుట్టింది , జ్ఞారోదయమైంది మహాపరినిర్వాణం పొందింది కూడా ఆరోజే అంతేకాదు, బౌద్ధ సాహిత్యం ప్రకారం యశోదర పుట్టిన రోజు కూడా వైశాఖ పౌర్ణమి బుద్ధ జయంతి తో పాటు యశోధర జయంతి కూడా అని ఆయన తెలిపారు. గౌతమ బుద్ధుడు మానవాళికి సహనాన్ని, ప్రేమతత్వాన్ని అహింసను, శాంతిని పంచిన బుద్ధుని సామాజిక విలువలు భారత రాజ్యాంగ పీఠిక అనే స్వేచ్ఛ సమానత్వం సోదర బావం సమాన్యాయం ఉన్నాయని, ఆందోళన, విచారం, అభద్రతా బావం, వృద్దాప్యం, సత్యం, ధర్మం, శాంతి మార్గాన్ని ప్రబోధించిన గొప్ప తత్వవేత్త అని అన్నారు. కుల, మత, వర్గ, వర్ణ విభేదాలు లేకుండా ఒక విశిష్టతత్వం జీవితం చాలా చిన్నది ఒక రోజు ఒక గంట ఒక నిమిషం ఏదీ తిరిగి మళ్లీ రాదని, దేశాలు, వాగ్వివాదాలు వద్దు అందరితో నవ్వుతూ మాట్లాడు సంతోషంగా జీవించు ప్రపంచంలో ఏ దేవుడు లేడు మీకోసం ఏ దేవుడు రాడు అహింస సద్భావంతో మెలగాలి అంటై విశ్వమానవాళికి ప్రేమతత్వాన్ని బోధించిన బుద్ధుని బోధనలు మానవాళికి సదా ఆచరణీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కవి పండితుడు బూరోజు గిరిరాజాచారి, కవి శ్రేష్టుడు, వ్యాఖ్యాత డా.నాయకంటి నరసింహశర్మ, చీర్ల నాగేంద్రం సాగర్,మండ్లదేవన్న నాయుడు,కావలిబాలస్వామి నాయుడు, కళాకారుడు నందిమల్ల దప్పునాగరాజు,విభూదీఈశ్వర్,రంగ స్వామి,రవి రాజ్, ఉల్లంగొండ రాము, శేఖర్, తదితరులు ఉన్నారు.

## నేను కాంగ్రెస్ తోనే ఉంటా..

**పల్లె పల్లెకు కాంగ్రెస్ కార్యక్రమంలో చింతలపల్లి జగదీశ్వరరావు..**



**వీపనగండ్ల,మే 04 ప్రభాతవార్త:** కొల్లాపూర్ నియెజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్ర దిగ్విజయంగా కొనసాగుతుంది. బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్ రావు శుక్రవారం మండల పరిధిలోని తూముకుంట గ్రామంలో జోడో యాత్రలో పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజలతో మమేకం అవుతూ వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల కష్టాలన్నీ తీరుస్తానని వారికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా మీద వస్తున్న అసత్య ఆరోపణలకు బదులుగా సమాధానమిస్తూ నేను కాంగ్రెస్ పార్టీలోనే చివరిదాకా ఉంటానంటూ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుంచి నేను విజయం సాధిస్తానని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రంగినేని జగదీశ్వర్, నాగర్‌కర్నూల్ జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు రాము యాదవ్, వీపనగండ్ల మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విజయభాస్కర్ రెడ్డి, వీపనగండ్ల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్, మండల మైనార్టీ అధ్యక్షులు సుల్తాన్, తూముకుంట గ్రామ నాయకులు శివ శంకర్ గౌడ్, నిరంజన్ గౌడ్, రాజేందర్ రెడ్డి, సురేష్, డీలర్ రామస్వామి, ప్రసాద్, జగమోని, బోయ రామకృష్ణ, గొల్ల కృష్ణయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ తిమ్మప్పస్వామి కళ్యాణోత్సవం

**మల్దకల్,మే 05 ప్రభాతవార్త:** శ్రీ స్వయంభూ లక్ష్మివెంకటేశ్వరస్వామి దేవాలయం పౌర్ణమి సందర్భంగా శుక్రవారం కళ్యాణ మండపంలో స్వామివారి కళ్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. దేవాలయ చైర్మన్ ప్రహ్లాదరావు, ఈఓ సత్యచంద్రారెడ్డి ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛరణల మధ్య అర్చకులు రమేష్, మధుసూదనాచారి, రవి,దీరేంద్రదాస్ కళ్యాణం జరిపించారు.కళ్యాణం చేయించిన భక్తులలో పురుషోత్తరావు, వికె రఘురాం, గడలే రాజ్‌కుమార్‌స్వామి కళ్యాణోత్సవం నిర్వహించారు.కళ్యాణం నిర్వహించిన భక్తులను చైర్మన్ ప్రహ్లాదరావు శేష వస్త్రంతో సన్మానించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానానికి విరాళం

**దేవరకద్ర,మే 05 ప్రభాతవార్త:** దేవరకద్ర రైల్వేస్టేషన్ వాడలో నూతనంగా పునర్నిర్మాణం చేస్తున్న శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం నిర్మాణానికి శుక్రవారం మహబూబ్‌నగర్ ఆర్టీసి కంట్రోలర్ రామలక్ష్మి రూ.10వేల రూపాయల విరాళాన్ని అందజే శారు.ఈ దేవస్థానం నిర్మాణానికి గత కొన్ని రోజులుగా చాలామంది విరాళాలను అందజేస్తున్నారు. అందులో భాగంగానే రామలక్ష్మి ఈ విరాళాన్ని దేవస్థానం నిర్వహకులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆ వాడ పెద్దలు,యువకులు పాల్గొన్నారు.



## క్రీడలు స్నేహపూర్వకంగా నిర్వహించుకోవాలి..

**కొత్తకోట,మే04ప్రభాతవార్త:** క్రీడలను స్నేహపూర్వకంగా నిర్వహించుకోవాలని మాజీ జడ్పీటీసీ విశ్వేశ్వర్ అన్నారు. పట్టణంలో నిర్వహిస్తున్న ఆరోగ్య క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న సెమీ ఫైనల్ లో తలపడుతున్న పెబ్బేరు, వరపర్తి జట్ల క్రీడాకారులను పరి చయం చేసుకొని టాస్ ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలు పోటములు సహజమని, గ్రామీణ క్రీడాకా రులను ప్రోత్సహించాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శరీర ధృఢత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి ప్రశాంత్, క్రికెట్ క్లబ్ ఫౌండర్ శేఖర్ గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ బాలకృష్ణా రెడ్డి, కౌన్సిలర్ తిరుపతయ్య, లక్ష్మీ రెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, కురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, మే 05 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలంలోని కుర్మిద్ద గ్రామానికి చెందిన పడకల్ వెంకటయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఉమ్మడి పాలమూరు జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందించి మృతుడి కుటుంబానికి అండగా ఉంటానన్నార. అదే విధంగా గ్రామానికి చెందిన పర్వతాలు అనారోగ్యంతో బాధపడుతూ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్సీ అతనికి 2 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అండగా ఉంటానని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, నాయకులు తదితరులు ఉన్నారు.

# రూ.1లక్ష ఎల్‌ఓసీ చెక్కు అందజేత



ఎల్‌ఓసీ చెక్కు అందజేస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 05 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ మండలంలోని కుమ్మెర గ్రామానికి చెందిన పల్లె బాలయ్య పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. కుటుంబ ఆర్థిక ఇబ్బందుల వల్ల మెరుగైన వైద్య చికిత్స చేయించుకోలేని పరిస్థితుల్లో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి దృష్టికి తీసుకొని రావడంతో స్పందించిన ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి రూ.1లక్ష ఎల్‌ఓసీ చెక్కును అందించారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు ఉన్నారు.

## శివాలయానికి భూమి పూజ



శివాలయ పునర్ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న యువకులు

**వెల్దండ, మే05 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ సమీపంలో ఉన్న స్థలంలో శివాలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన యువకులు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో శివాలయం ఉన్నదని, అదే స్థలంలో కొత్తగా శివాలయ నిర్మాణం చేపడుతామని, భక్తులు సహకరించాలన్నారు. కార్యక్రమంలో యువకులు రామకృష్ణ, రమేష్, బీఆర్‌కే, యాదగిరి, కొండలురెడ్డి, అనిల్,రామస్వామి, వెంకటేష్,శ్రీశైలం ముదిరాజ్, భరత్‌గౌడ్, ఆనంద్,టిల్లు, శివ, కొండలు, శ్రీనివాస్‌రెడ్డితో పాటు తదితరులు ఉన్నారు.

## అంగరంగ వైభవంగా శివపార్వతుల కల్యాణం

**కొత్తకోట,మే 05 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కానా యపల్లి స్టేజీ సమీపంలో ఉన్న శ్రీదత్త కోటిలింగేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం శివ పార్వతుల కళ్యాణం అంగ రంగ వైభవంగా నిర్వహిం చారు. బౌద్ధ పౌర్ణమి సంద ర్భంగా శివలింగానికి అబిషేకా లు, అర్చనలతో పాటు రుద్రాబిషేకం నిర్వహించారు. అంతకు ముందు మహిళలు కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి కండక్టర్ శేఖరయ్య, మహేశ్వర్,అర్చకులు జగదీష్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు
## మద్ధతుగా సర్పంచుల ఆర్థిక సాయం

**అడ్డాకుల,మే 05 ప్రభాతవార్త:** అడ్డాకుల మండల కేంద్రంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శులు రెగ్యులరైజేషన్ కోసం చేస్తున్న సమ్మెకు మద్దతుగా పెద్దమునగల్ చెడు గ్రామ సర్పంచ్ ఎన్.వియలక్ష్మీ రాజశేఖర్ రెడ్డి రూ.10 వేలు, కన్మనూరు గ్రామ సర్పంచ్ సుమతమ్మ భీమ్‌రెడ్డి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

## నందిమల్ల గౌతమ్ జన్మదినం సందర్భంగా
## వృద్ధాశ్రమంలో అన్నప్రసాద వితరణ

**వనపర్తి టౌన్,మే 05 ప్రభాతవార్త:** నందిమల్ల గౌతమ్ జన్మదినం సందర్భంగా అన్న ప్రసాద వితరణ చేసినట్లు రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి నందిమల్ల శారద తెలిపారు. శుక్రవారం సోనూసూద్ వృద్ధాశ్రమంలో తన కుమారుడు నందిమల్ల గౌతమ్ జన్మదినం సందర్భంగా అన్న ప్రసాద వితరణ చేశారని, జన్మదిన వేడుకలు, పెళ్లి రోజు సందర్భాల్లో వృద్ధా ఖర్చులు చేయకుండా వృద్ధాశ్రమాల్లో సేవా కార్యక్రమాలు చేయడం వల్ల ఆత్మసంతృప్తి, సంతోషంగా ఉంటుందని ఆమె అన్నారు. వృద్ధాశ్రమ నిర్వహకుడు రాము జన్మదినం సందర్భంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిమలన అశోక్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వివాహవేడుకకు హాజరైన జడ్పీటీసీ

**అడ్డాకుల,మే 05 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కన్మనూరు గ్రామంలో వర్కటి పుల్లారెడ్డి కొడుకు వివాహానికి అడ్డాకుల జడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ సుమతమ్మ భీమ్ రెడ్డి, సీనియర్ నాయకులు చంద్రమోహన్ రెడ్డి, ఉపసర్పంచ్ రాజవర్ధన్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుద్యోగులను మోసం చేస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం



**వెల్దండ, మే 05 ప్రభాతవార్త:** రాష్ట్రంలో నిరుద్యోగ యువతీ, యువకులు, విద్యార్థుల జీవితాలతో సీఎం కేసీఆర్ చెలగాటమాడుతున్నారని ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి పేర్కొన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్య క్షులు మోతిలాల్‌నాయక్‌తో కలిసి వంశీచంద్‌రెడ్డి మాట్లాడుతూ నీళ్ల, నిధు లు, నియామకాల నినాదాలతో స్వరాష్ట్ర అకాంక్షను రగిలించి ఉద్యమాన్ని సాధించిన తెలంగాణలో గారడి మాటలతో గద్దెనెక్కి అందరి అకాంక్షలకు తూ ట్లు పొడుస్తూ తన సంపాదను రెట్టింపు చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ పాలనను వ్యాపారం చేశారని, పరీక్ష సమయాల్లో పేపర్ లీకేజీ వ్యవహారం కూడా వ్యాపారంగా కొనసాగుతుందన్నారు. రాబోవు ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడానికి అందరు సిద్ధంగా ఉండా లన్నారు.కార్యక్రమంలో మట్ట వెంకటయ్యగౌడ్, తక్కళ్లపల్లిశేఖర్,పుల్లయ్య, మధుసూదన్‌రెడ్డి,శ్రీనివాస్‌యాదవ్,హమీద్, దశరథం, రాఘవేందర్, రాజు నాయక్, చంద్రకాంత్‌గౌడ్, చెన్నయ్య ఉన్నారు.

# ఉపాధి కూలీ రేట్లు, పని దినాలు పెంచాలి



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

**వీపనగండ్ల,మే 05 ప్రభాతవార్త:** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంగినేనిపల్లి గ్రామంలో ఉపాధి పని చేస్తున్న కూలీల సమస్యలు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.ఆంజనేయులు గ్రామ కమిటీ సభ్యులు శేఖర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కేంద్ర బీజేపీ ప్రభుత్వం పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకున్న తరువాత ఉపాధి కూలీలకు పని భారాన్ని పెంచుతూ తక్కువ కూలీ ఇస్తూ, మంచి నీటి సౌకర్యాలు కానీ, పనిముట్లు కానీ, సమ్మర్ అలవెన్స్, డబ్బులు, రవాణా సౌకర్యపు డబ్బులను ఇవ్వకుండా రద్దు చేయడం జరిగిందని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఉపాధి హామీలో పని చేస్తున్న వ్యవసాయ కూలీలకు కూలీ రేట్లు పెంచకుండా, పని దినాలు పెంచకుండా గత సౌకర్యాలు కూడా కల్పించకుండా పని ప్రదేశం నుండి ఫోటో ఫ్రాక్చర్‌ను పంపే విధానం కూలీలకు భారం పెంచడం తప్ప కూలీలకు న్యాయం జరిగేటువంటి పరిస్థితి లేదని అన్నారు. ఇవి ఏవి పట్టనట్లుగా ఈనాడు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్ర ప్రభుత్వం తూట్లు పడేటట్టుగా చేసి పూర్తి చట్టాన్ని ఎత్తివేసే ప్రక్రియలో నేటి బీజేపీ కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు. వ్యవసాయ కూలీలపై ఏ మాత్రం ప్రేమ ఉన్న ఈ కేంద్ర బీజేపీ ప్రభుత్వం కూలీ రేటు రూ.600లు పెంచాలని, 100 రోజుల నుంచి 200రోజులకు పని దినాలు పెంచాలని సమ్మర్ అలవెన్స్‌లను యధావిధిగా కొనసాగించాలని అన్నారు. ఈ డిమాండ్ల సాధన కోసం మే 16వ తేదీన వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వందలాది మంది కూలీలతో ధర్నా ఉంటుందని ఈ ధర్నా జిల్లా నలుమూలల నుంచి వందలాది మంది కూలీలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

# వివాహా వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ మేఘారెడ్డి



బలీద్‌పల్లి శ్రీనివాసులు శెట్టి కుమారిని వివాహానికి హాజరై నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న ఎంపీపీ మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి,మే05 ప్రభాతవార్త:** వనపర్తి నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో జరిగిన పలు వివాహాలకు నియోజకవర్గ నాయకులు పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మొదటగా కొత్తకోట పట్టణంలోని శివ గార్డెన్ లో జరిగిన బలీద్‌పల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసులు శెట్టి కుమారుడు చరణ్ వివాహానికి హాజరయ్యారు. అనంతరం జల్లాఘణపురం మండల కేంద్రంలో జరిగిన మధు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అక్కడి నుండి చీకురు చెట్టు తాండాలో జరిగిన శంకర్ కూతురు పెళ్లి వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం వనపర్తి జిల్లా కేంద్రంలో జరిగిన మనిగిళ్ల మాజీ సర్పంచ్ కొండ రవీందర్ రెడ్డి కుమారుని పెళ్లి వేడుకల్లో పాల్గొని కొత్త జంటను ఆశీర్వదించారు.మండల కేంద్రంలో తల్లిదండ్రులు లేని పేద పెళ్లి కూతురు అనిత వివాహానికి హాజరై రూ.5వేల ఆర్థిక సహాయం అందజే శారు. ఆయన వెంట పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు, పెద్దమందడి మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు ఐ.సత్యారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సాక వెంకటయ్య, వెల్టూరు సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, బలీద్‌పల్లి మాజీ సర్పంచ్ నరసింహా రెడ్డి, మనిగిళ్ల తిరుపతి రెడ్డి, ప్రవీణ్ కుమార్‌రెడ్డి, వాకిటి బాలరాజు,తిరుపతి యాదవ్, వెల్టూరు నరేష్, టైలర్ రవి, బలీద్‌పల్లి యువకులుశ్రీధర్‌యాదవ్, టీఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

# చెక్‌పోస్టు దగ్గర ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

**మక్తల్,మే 05 ప్రభాతవార్త:** కర్నాటక రాష్ట్రంలో ఈనెల 10వ తేదీన ఎన్నికల సందర్భంగా ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు శుక్రవారం పోలీస్ స్టేషన్ పరిధిలోని జిలాల్పూర్ చెక్‌పోస్టును సిఐ రవిబాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. సరిహద్దుల్లో వచ్చిపోయే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సిఐ తెలిపారు. చెక్ పోస్టులో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బంది, రెవెన్యూ అధికారులు అందరు అప్రమత్తంగా ఉండాలని 24/7 విధులు నిర్వర్తిస్తూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీచేసి వాటి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని తెలిపారు. కర్నాటక ఎలక్షన్ సందర్భంగా అక్రమంగా మద్యం, డబ్బులు, చీరలు మొదలగు రవాణా జరగకుండా చూడాలని తెలిపారు. చెక్‌పోస్టు దగ్గర పోలీస్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సిఐ సూచించారు.




వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీస్ సిబ్బంది

# మేడే వారోత్సవాల సందర్భంగా కవి సమ్మేళనం

**వనపర్తి టౌన్,మే 05 ప్రభాతవార్త:** కవులు, మేధావులు నూటికి 95% దోపిడికి గురవుతున్న ప్రజానీకం వైపు కార్మికవర్గపక్షపాతులుగా రచనలు ఉండాలని సీఐటీయు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పేర్కొన్నారు. వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సీఐటీయు జిల్లా కార్యాలయంలో మేడే వారోత్స వాల సందర్భంగా కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గోపాలకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమ్మేళనానికి ముఖ్యమైన కవులు, సాహితీ సంస్థ కార్యదర్శి బైరోజు చంద్రశేఖర్, ప్రముఖ కవుతు జనజ్వాల రాధాకృష్ణ, నాయకంటి నరసింహశర్మ, ప్రజావాగ్గేయకారుడు, కళాకారుడు రాజారాం ప్రకాష్‌లు హాజరయ్యారు. కవులను ఉద్దేశించి పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజలపక్షం రచనలు అవసరమని అన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం 1926లో సాధించుకున్న కార్మిక చట్టా లనురద్దు చేసి, 4లేబర్ కోడ్‌లు తెచ్చి కార్మికవర్గానికి నష్టం కలిగిస్తుందని, పేర్కొన్నారు.ఈ వారోత్స వాలకు హాజరైనవారు ప్రకాష్‌రెడ్డి, డి.కురుమ య్య, తెలంగాణ సాహితి జిల్లా కార్యదర్శి వెంకటేష్ చారి, స్వరాజ్యం కవి, ప్రవీణ్,బి.శ్యామ్‌సుందర్, పి.వెంకటేష్ చారి, ఎండి ముజీబ్, ఆదామ్ రాజు, స్వేచ్ఛా సంఘం రాష్ట్ర నాయకులు హాజరై కవి సమ్మేళనంలో వారి రచనలు వివరించారు. సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, యూటీఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి రవిప్రసాద్ గౌడ్, డీవైఎఫ్ఐ సహాయ కార్యదర్శి మహేష్ లు పాల్గొన్నారు.




కవి సమ్మేళనంలో మాట్లాడుతున్న బైరోజు చంద్రశేఖర్

# ఖిల్లాఘనపురం, పెద్దమందడి మండలాల యువకులు బీఆర్‌ఎస్‌లో చేరిక..

◆ బీఆర్‌ఎస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి,మే 05 ప్రభాతవార్త:** వనపర్తి నియోజకవర్గ పరిధిలోని జల్లాఘణపురం, పెద్దమందడి మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన యువకులు శుక్రవారం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. చిలకటోనిపల్లి, వీరాయిపల్లి, చిన్న మందడి, రుక్కన్నపల్లి, శాపూర్ గ్రామాలకు చెందిన దాదాపు 20మంది యువకులు హైదరాబాద్‌లోని మంత్రుల సముదాయంలో వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి బీఆర్ఎస్ కండువాలు మెడలో వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వెంకట రాములు, సురేష్, శ్రీను,అప్పాజి, మహేష్,కె.కుమార్, చిలకటోనిపల్లి ఉపసర్పంచ్ రాములు, కృష్ణ, చంద్రయ్య, అంజి, ఈశ్వర్, వెంకటేష్, శ్రీను, తదితరులు మంత్రి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మనిగిల్ల ఉపసర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్,కార్తిక్, విజయ్, తదితరులు ఉన్నారు.



మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న యువకులు

## మనిగిళ్ల మాజీ సర్పంచ్ కుమారుడి
## వివాహానికి హాజరైన మంత్రి నిరంజన్ రెడ్డి



**పెద్దమందడి,మే 05 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మనిగిళ్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొండా రవీందర్ రెడ్డి కుమారుడు కొండా హరీష్ రెడ్డి, హరిత ల వివాహం వనపర్తి కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్ లో జరిగింది. ఈ వివాహ వేడుకకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మంత్రి వెంట జిల్లా రైతు బంధు అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ వెంకటస్వామి, మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, మనిగిళ్ల ఉపసర్పంచ్ పి.శ్రీనివాస్‌గౌడ్, తదితరులు ఉన్నారు.

## శ్రీశ్రీశ్రీ ఇంజమ్మ అవ్వ జాతర
## పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**గద్వాల ప్రతినిధి,మే 05 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గట్టు మండల పరిధిలోని ఇందువాసి గ్రామంలో త్వరలో జరగబోయే శ్రీశ్రీశ్రీ ఇంజమ్మ అవ్వ జాతర పోస్టర్‌ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్‌గౌడ్, ఎంపిపి విజయ్, కౌన్సిలర్ నాగిరెడ్డి, ఎంపిటిసి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు భగీరథ వంశీ, తిమ్మప్ప, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రెగ్యులర్ చేసే వరకు తమ పోరాటం ఆగదు

**గద్వాల ప్రతినిధి,మే 05 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శులను, రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ గద్వాల జిల్లా పరిషత్ కార్యాలయంలో 8వ రోజు సమ్మెలో భాగంగా రంగవల్లికల ద్వారా తమ నిరసనను తెలిపారు. శాంతియుతంగా, న్యాయబద్ధంగా ప్రభుత్వానికి విన్నవించుకున్న ఇంతవరకు ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమని జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘ డివిజన్ అధ్యక్షులు రాధగోపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రొఫెషనరీ మూడు సంవత్సరాల కాలం ముగిసినప్పటికి ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు.ఉద్యోగ సంఘాలు, రాజకీయ పార్టీలు న్యాయబద్ధమైన తమ సమ్మెకు సంఘీభావం ప్రకటిస్తూ మద్దతు తెలుపుతున్నారని ఆయన చెప్పారు. ఇటువంటి సమయంలో ప్రభుత్వం తమతో చర్చలు జరిపి రెగ్యులరైజ్ చేయాలని ఆయన సూచించారు. ఉత్తమ గ్రామ పంచాయతీలుగా ఎంపికై గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సూత్రధారులైన పంచాయతీ కార్యదర్శుల పట్ల ప్రభుత్వం ఎందుకు ఇంత కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు రాధాగోపాల్, ప్రధాన కార్యదర్శి భరత్‌నాయుడు, పాండు, కోశాధికారి బసిరెడ్డి, వసంతకుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ కృష్ణమూర్తి, భాస్కర్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడు సత్యనారాయణ, సభ్యులు పరమేష్, గురునాయక్, రమేష్, తిరుమలేష్, రమ్య, కృష్ణవేణి పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న పంచాయతీ కార్యదర్శులు

## రాజీ మార్గమే రాజమార్గం..



సమావేశంలో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి వి.రజిని

**వనపర్తి క్రైమ్,మే 05 ప్రభాతవార్త:** రాజీమార్గం ద్వారా కేసులను అధిక సంఖ్యలో పరిష్కారం చేయవచ్చని జూనియర్ సివిల్ జడ్జి వి.రజిని పేర్కొన్నారు. జూన్ 10న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ గురించి శుక్రవారం పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశానికి జూనియర్ సివిల్ జడ్జి వి.రజిని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజీమార్గం ద్వారానే కేసులను అధిక సంఖ్యలో పరిష్కారం చేయాలని ఆమె కోరారు. ప్రతి పోలీస్ స్టేషన్ లో జాతీయ లోక్ అదాలత్ గురించి సూచికబోర్డులను పెట్టాలని ప్రజలకు రాజీమార్గం ద్వారా క్రిమినల్ కేసులు పరిష్కారం అయ్యే విధంగా కేసులను పరిష్కరించాలని ఆమె కోరారు. అధిక సంఖ్యలో పెండింగ్ లో ఉన్న పాత కేసులను పరిష్కారం చేయాలని ఈ కేసుల్లో కక్షదారులు రాజీమార్గం ద్వారా సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. ఈ సమావేశానికి వై.జానకి,పోలీస్ అధికారులు హాజరయ్యారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**గండీడ్,మే 05 ప్రభాతవార్త:** మహ్మదాబాద్ మండలం నంచర్ల గ్రామంలో దొమ్మరి ఎల్లమ్మ అనారోగ్యంతో మరణించడంతో ఎమ్మెల్యే కొప్పుల రమేష్‌రెడ్డి వారి కుటుంబానికి రూ. 5 వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో జడ్పీటిసి ఎం.శ్రీనివాస్‌రెడ్డి,మాజీ గ్రంథాలయ అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బిక్షపతి, టిఆర్ఎస్ గ్రామ కమిటి అధ్యక్షులు కిష్టయ్య యాదవ్, టిఆర్ఎస్ పార్టీసీనియర్ కార్యకర్తలు కుమ్మరి అంజయ్య, బంటు హనుమంతు, రాజుగౌడ్, వెంకటేష్, బి. శ్రీనివాసులు, గ్రామ ప్రజలు ఆమె ఆత్మకు శాంతి కలగాలని పేర్కొన్నారు.

## ఘనంగా మహా రథోత్సవం



మహా రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**మక్తల్,మే 05 ప్రభాతవార్త:** నారాయణపేట పరిమళపురంలో శుక్రవారం రాఘవేంద్ర సహిత లక్ష్మి నరసింహస్వామి దేవాలయంలో శుక్రవారం మహరథోత్స వం వేడుకలు వైభవంగా జరిగాయి.ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు లక్ష్మి నరసింహస్వామి కళ్యాణ మహోత్సవాన్ని జోషిరఘుప్రేమచారి శాస్త్రబద్ధంగా నిర్వహించారు. భజన పల్లకసేవ సర్వసేవ తదితర కార్యక్రమాలు జరిగాయి.కార్యక్రమంలో రాఘవేంద్ర సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## వివాహా వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న ప్రజాప్రతినిధులు

**వనపర్తి ప్రతినిధి,మే 05 ప్రభాతవార్త:** వనపర్తి మున్సిపల్ కౌన్సిలర్ బండారు కృష్ణ కూతురు వివాహానికి నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, వనపర్తి మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, మార్కెట్ చైర్మెన్ రమేష్ గౌడ్‌లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట వనపర్తి మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన జడ్పీ చైర్‌పర్సన్



వధూవరులను ఆశీర్వదిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే

**ధరూర్,మే 05 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు డిఆర్ శ్రీధర్ కుమార్ వివాహం కర్నూల్ జిర్‌సి ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ధరూర్ మాజీ ఎంపిటిసి డిఆర్ శ్రీధర్ కూతురు శ్రీయ వెడ్స్ సూర్యతేజ వివాహానికి ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్యలు హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఆమెతో పాటు శ్రీనాథ్‌రెడ్డి, కురువ పల్లయ్య, జైపాల్‌రెడ్డి, వీరేష్, గణేష్ పాల్గొన్నారు.

## కళాశాలకు విరాళం అందజేత



**నారాయణపేట ప్రతినిధి,మే 05 ప్రభాతవార్త:** తాము చదువుకున్న డిగ్రీ కళాశాల ప్రభుత్వ పరం కావడం న్యాక్ గుర్తింపు కోసం పోటీపడడంతో కళాశాలలో మౌలిక వసతుల కల్పనకు పూర్వ విద్యార్థుల నుంచి సహాయ సహకారాలు అందించాలని కళాశాల ప్రిన్సిపల్ పిలుపునివ్వడంతో 2000,2003 బ్యాచ్‌కు చెందిన 22 మంది పూర్వ విద్యార్థులు తమ వంతుగా రూ. 22 వేల రూపాయలను శుక్రవారం కళాశాల ప్రిన్సిపల్ రంగారెడ్డికి అందజేశారు. కళాశాల అభివృద్ధి కోసం పూర్వ విద్యార్థులు స్పందించి తమ వంతుగా విరాళాలు అందించడంతో ప్రిన్సిపాల్ పూర్వ విద్యార్థులను అభినందించారు. తాము చదువుకున్న కళాశాలను మరింత అభివృద్ధి చేయడం కోసం తమ వంతుగా ఎల్లవేళలా అన్ని విధాలా సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని తమ సేవలను వినియోగించుకోవాలని పూర్వ విద్యార్థులు ఈ సందర్భంగా ప్రిన్సిపల్‌ను కోరారు. విరాళం అందజేసిన వారిలో పేట పుర కౌన్సిలర్ ఎండి సలీం, తుల్జారాం, రవిందర్‌రెడ్డి, మొహ్మద్ జానీలు ఉన్నారు.



పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

## పంచాయతీ భవన నిర్మాణానికి శ్రీకారం

**జహీరాబాద్(మొగుడంపల్లి), మే 5, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలంలోని ఔరంగనగర్ గ్రామంలో నూతన పంచాయితీ భవనం, మైనార్టీ కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు శుక్రవారం భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ 20 లక్షల ఎంజిఎన్‌ఆర్‌ఈజిఎస్ నిధులతో కొత్త గ్రామ పంచాయితీ భవన నిర్మాణం, 5 లక్షల సిడిపి నిధులతో మైనార్టీ కమ్యూనిటీ భవనాలను నిర్మించనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు నారాయణయాదవ్, మాజీ సొసైటీ చైర్మన్ సంజీవరెడ్డి, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు బంగారి సురేష్, ఇప్పెపల్లి సొసైటీ చైర్మన్ దాసరి మచ్చేందర్, సర్పంచ్‌లు హాబ్సిరాజు, తియోతి, ప్రసాద్, కృష్ణ,నాయకులు మిథున్‌రాజ్, పాండురంగారెడ్డి, ఖాన్ సాబ్, హుస్సేన్ ఖాన్ సాబ్, మాజీ ఎంపిటిసి సభ్యులు కె సిద్దన్న, మస్తాన్ పాష, రాములు, గ్రామ శాఖ అధ్యక్షులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## పెళ్లి కూతురుకు పుస్తెమెట్టెల బహూకరణ



పెళ్లికూతురుకు పుస్తెమెట్టెలు బహుకరిస్తున్న రమేష్ దంపతులు

**పుల్కల్, మే 5, ప్రభాతవార్త:** మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన అనాథ పెళ్లి కూతురు శ్రీలతకు జడ్పీటిసి సభ్యులు రమేష్ తన వంతుగా సహకారం అందచేశారు. శుక్రవారం గ్రామంలో జరిగిన వివాహానికి జడ్పీటిసి సభ్యులు రమేష్ సతీమణి అనసూయతో హాజరై పెళ్లి కూతురుకు పెస్తె మెట్టెలు అందించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. గతంలో వధువు తల్లిదండ్రులు తిరిగిరాని లోకాలకు చేరిపోవడంతో జడ్పీటిసి సభ్యులు ఇంటిని నిర్మించి ఇచ్చారు.

## వైద్య ఆరోగ్య రంగంలో దేశంలో తెలంగాణ ముందుంది

### అన్ని జిల్లాలో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించాలి

### వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు



మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

**కొండపాక, మే 5, ప్రభాతవార్త**

దేశంలోనే తెలంగాణ రాష్ట్రం వైద్య రంగంలో అగ్రగామిగా ముం దుకు పోతుందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. గురువారం కొండపాక మండల పరిధిలోని అక్సిజన్ పార్కులో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందితో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా దుతూ ఒక అన్నగా, మీ కుటుంబ సభ్యునిగా ఈ సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగిందని మరింత చురుకుగా పని చేయ డానికి మీకు చిరు కానుకలను అందించనున్నట్లు వివరించారు. ప్రతి నిత్యం పని ఒత్తిడిలో ఉండే వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందికి అన్ని జిల్లాల్లో ఇదే విధంగా ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిం చాలని రాష్ట్ర ఆరోగ్య శాఖ డైరెక్టర్ శ్రీనివాస్‌రావుకు సూచిం చారు. వైద్య ఆరోగ్య సమస్యలతో వచ్చే వారిని కన్న పిల్లలుగా, తల్లిదండ్రులకు సేవ చేసే వారిగా ఆశా కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు తమ పని చేస్తున్నారని కొనియాడారు. వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందిని నా ఇల్లు, నా కుటుంబం అని మంత్రి సంభోదిం చారు. మనమంతా ప్రజలకు సేవకులం హోదాలు వేరు కావచ్చు కాని ప్రజలకు సేవకులం అంటు సిబ్బందిలో ఉత్సహం నింపారు. ఆత్మీయ సమ్మేళనం సాంస్కృతిక, ఆట పాటలతో ఉత్సహంగా సాగింది. జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్ ఖాన్, జడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ పాల్గొన్నారు. అంతకు ముందు రాష్ట్ర హెల్త్ డైరెక్టర శ్రీనివాసరావు మాట్లాడుతూ కోవిడ్ సమయంలో వైద్య సిబ్బంది చేసిన సేవలు అనిర్వచనియమన్నారు. తెలంగాణ రాకముందు 3 ప్రభుత్వ వైద్య కళాశాలు ఉండగా ఇప్పుడు 23 ప్రభుత్వ వైద్య కళాశాలు ఏర్పాటైనట్లు ఆయన వివరిం చారు. ఈ మేరకు డిఎం అండ్ హెచ్ఓ కాశీనాథ్ జన్మదినం సందర్భంగా కెక్ కట్ చేయించి మంత్రి, డి హెచ్‌లు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వైద్య సిబ్బందికి మంత్రి బోజనాలు వడ్డించారు. కార్యక్రమంలో జిల్లాలోని వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

### -మండల ఉపాధ్యక్షుడు వెంకట్ రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, మే 5, ప్రభాతవార్త:**

గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు కృషి చేయాలని మండల పార్టీ ఉపాధ్యక్షుడు కంచర్ల వెంకట్ రెడ్డి అన్నారు. ఘ ట్‌కేసర్ మండలం అవుశాపూర్‌లోని భారత్ ఫంక్షన్ హాలులో శుక్రవారం సాయంత్రం గ్రామ కాంగ్రెస్ పార్టీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేసినట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పార్టీ సీనియర్ నాయకుడు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌కు పోటీగా గ్రామంలో కాంగ్రెస్ బలంగా ఉందని అన్నారు. పార్టీని బలోపేతం చేసేందుకు నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఎస్‌కే.సల్మాన్ ఖాన్, వర్కింగ్ ప్రెసిడెంటుగా కాసుల వెంకటేశ్ గౌడ్, ఉపాధ్యక్షులుగా పడగం నరేశ్, బిట్ల బాక్కర్, ప్రధాన కార్యదర్శిగాయు. భాను ప్రకాశ్‌గౌడ్, సంయుక్త కార్య దర్శిగా ఎండీ. యూసుఫ్, కోశాధికారిగా ఏలుసాని ఐలయ్య, కార్యవర్గ సభ్యులుగా బి. సాయిగౌడ్, కె.శ్రీను, ఎస్‌డీ. సర్దార్, టి. సోనియా నాయక్, డి. రాజు నాయక్, సిహెచ్. జంగయ్య, ఎస్‌కె. హిమయ్ తదితరులను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొట్టి అమరేందర్ రెడ్డి, కొత్త జగదీశ్, మాజీ ఎంపీటీసీ రమేశ్, మదార్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

**జిల్లెడు చౌదరిగూడ, మే 05,(ప్రభాతవార్త):**

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ బాదితులకు అందజేశారు. జిల్లెడు చౌదరిగూడ మండ లంలోని గాలిగూడ గ్రామానికి చెందిన బాలమణికి ముఖ్య మంత్రి సహాయ నిధి మంజూరు అయిన రూ.19వేల చెక్కును ఆయన అందజేశారు.

# కేంద్ర ప్రభుత్వానికి అంబేద్కర్ మీద ప్రేమ ఉంటే నూతన

# పార్లమెంట్‌కు అంబేద్కర్ పేరు పెట్టాలి

### రాష్ట్ర మంత్రి తన్నీరు హరీష్‌రావు

**చిన్నకోడూరు, మే 5, ప్రభాతవార్త :**

పార్లమెంట్‌కు డాక్టర్ బి.అర్.అంబేద్కర్ పేరు పెట్టాలని రాష్ట్ర అర్థిక,అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు బిఅర్‌ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. చిన్నకోడూరు మండలపరిధిలోని అల్లీపూర్‌లో శుక్రవారం డాక్టర్ బి.అర్.అ ంబేద్కర్ విగ్రహాన్ని అవిష్కరించి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వానికి నిజంగా అంబేద్కర్ మీద ప్రేమ ఉంటే నూతనంగా నిర్మించే పార్లమెంట్‌కు అంబేద్కర్ పేరు పెట్టాలన్నారు. అర్థిక, అసమానతలు తొలిగించేందుకు సిఎం కెసిఅర్ దేశంలో ఎక్కడ లేని విధంగా దళితబంధు పథకం అమలు చేస్తున్నారని తెలిపారు. రాజ్యాంగ నిర్మాత అందరి హక్కులు, సమానత్వం కోసం పోరాడిన మహానాయకుడు అంబేద్కర్ విగ్రహాన్ని బుద్ద పౌర్ణమి రోజు అవిష్కరించుకోవడం సంతోషంగా ఉందన్నారు. సామాజిక అంటరానితనం, అస్పృశ్యత పోవాలంటే కేవలం విద్యనే సాధ్యమవుతుందన్నారు. అందరికీ విద్య అందించడమే సిఎం కెసిఅర్ లక్ష్యమన్నారు. అంబేద్కర్ విగ్రహం పెట్టుకోవడం ఎంతో ముఖ్యమో అయన అశయాలను అచరించడం కూడా అంతే ముఖ్యమన్నారు. సిద్దిపేటలో ఎస్సీ గురుకుల బీఎస్సీ అగ్రికల్చర్ కళాశాలలను ఈ విద్యా సంవత్సరం ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి దళిత కుటుంబానికి దళితబంధు అందుతుందన్నారు. అంబేద్కర్ పుట్టిన మహారాష్ట్రలో దళిత సమాజం కెసిఅర్‌కు జేజేలు కొడుతుందన్నారు. హైదారాబాద్‌లో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని అవిష్కరించుకున్నామని గుర్తు చేశారు. రాష్ట్ర పరిపాలన జరిగే సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టి అందరికీ స్ఫూర్తి ఇచ్చేలా సిఎం కెసిఅర్ కృషి చేశారని తెలి



అల్లీపూర్‌లో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి హరీష్‌రావు

పారు. అర్హులైన అందరికీ ఇంటి అడుగు జాగలో ఇల్లు కట్టుకునేందుకు అర్థిక సహాయం రూ. 3లక్షలు అందించడం జరుగుతుందన్నారు. సిద్దిపేట ప్రభుత్వ అసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయన్నారు. ప్రభుత్వ గురకుల పాఠశాలలను నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలకు విద్యను అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ, ఎంపిపి కూర మాణిక్యరెడ్డి తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ నముండ్ల రామచంద్రం, వైస్ ఎంపిపి కీసర పాపయ్య, సర్పంచ్ రాజాబాయ్, ఎంపిటిసి లచ్చయ్య, సర్పంచ్ కాల్వ ఎల్లయ్య, పిఏసిఎస్ చైర్మన్ కనకరాజు, బిఅర్‌ఎస్ నాయకులు రాధాకృష్ణశర్మ, కాముని శ్రీనివాస్, కొండం రవీందర్‌రెడ్డి, పరకాల మల్లేశంగౌడ్, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బాధితుడు రమేష్‌కు ఫోన్‌ను అప్పగిస్తున్న పోలీసులు

## పోలీసుల నిజాయితీ

**పుల్కల్, మే 5, ప్రభాతవార్త:** పోగొట్టుకున్న ఫోన్‌ను పోలీసులు తిరిగి అప్పగించిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. మండలంలోని సింగూర్ గ్రామానికి చెందిన పుట్ల రమేష్ ఏప్రిల్ 18న తన సెల్ ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. సెల్ ఫోన్ పోయిందని తెలిసిన వెంటనే గ్రామంలోని మీ సేవ కేంద్రంలో ధరఖాస్తు చేసుకున్నాడు. పుల్కల్ పోలీసు ఠాణాకు చేరుకుని పోలీసులు సమాచారం అందించగా సిఈఐఆర్ పోర్టల్‌లో ఫోన్ వివరాలు నమోదు చేయడంతో రమేష్ పోగొట్టుకున్న ఫోన్‌ను తిరిగి పోలీసులు అందించారు.

## పట్టణంలో ఘనంగా బుద్ధ పూర్ణిమ జయంతి



బుద్ధపూర్ణిమ వేడుకల్లో పాల్గొన్న సమతా సైనిక్ దళ్ బాధ్యులు

**జహీరాబాద్, మే 5, ప్రభాతవార్త:** బుద్ధపూర్ణిమ జయంతిని శుక్రవారం పట్టణంలోని రాయల్ కోర్టు ఫంక్షన్ హాల్‌లో విఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. గౌతమ బుద్ధుని చిత్ర పటానికి పూల మాలలువేసి ఘనంగా నివా ళులు అర్పించారు. ఈ సందర్భంగా వ్యక్తలు మాట్లాడుతూ సమాజానికి గౌతమ బుద్ధుడు బోధించిన బోధనలను గుర్తు చేసుకున్నారు. శాంతి కొరకు బుద్ధుడు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సామాజిక ఉద్యమకారుడు ఢిల్లీ వసంత్, మాజీ కౌన్సిలర్ నామా రవికిరణ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కండెం నర్సింలు, ఝరాసంగం మండల జడ్పీటిసి సభ్యులు వినీల నరేష్, అంబేద్కర్ భవన నిర్మాణ అధ్యక్షులు మొగులయ్య గౌతమ్, ఉపాధ్యాయులు డి శ్రీనివాస్, రామచందర్ భీం వంశీ, కే నర్సింలు, బిచ్చయ్య, సుభాష్, సమతా సైనిక్ దళ్ అధ్యక్షులు బాలరాజ్, విష్ణు, వైద్యనాథ్, రవికుమార్, ముకుంద్ తదితరులు పాల్గొన్నారు.

## 19వ రోజుకు చేరిన విఓఏల సమ్మె



ఝరాసంగంలో విఓఏల సమ్మె దృశ్యం

**ఝరాసంగం, మే5, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలోని ఇందిరా క్రాంతి పథకం కార్యాలయ ఆవరణలో విఓఏలు చేస్తున్న నిరవదిక సమ్మె శుక్రవారంతో 19వ రోజుకు చేరుకుంది. 19 రోజులుగా సమ్మె చేస్తు న్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని విఓఏల ఆం దోళన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. విఓఏలు చేస్తున్న సమ్మెకు విఓ లీడర్లు శుక్రారం మద్దతు ప్రకటించారు.

## విఓఏల సమస్యలు పరిష్కరించాలి : టిపిసిసి నేత నరోత్తం

**జహీరాబాద్, మే 5, ప్రభాతవార్త:** జహీరాబాద్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు విఓఏలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె శిబిరాన్ని టిపిసిసి నేత వై నరోత్తం శుక్రవారం సందర్శించి విఓఏల సమ్మెకు మద్దతు పలికారు. ఈ సందర్భంగా నరోత్తం మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉద్యోగులకు భద్రత లేకుండా పోయిందని, ఎన్నికల సందర్భంగా కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేసిన హామీలు ఏ మేరకు అమలయ్యాయో ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఐకెపి విఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి తగు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రాజ్ నాయక్, మోహన్‌రెడ్డి, మహ్మద్ షరీఫ్, భూమ్‌రెడ్డి, సురేష్, పెంటన్న, చెంగల్ జైపాల్, సామేల్, అనీఫ్, షాహీద్, విఓఏలు పాల్గొన్నారు.



విఓఏల సమ్మెలో మాట్లాడుతున్న టిపిసిసి నేత నరోత్తం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మనోహర్‌యాదవ్

## పాలకవర్గం పంపకాల గొడవతో అభివృద్ధి కుంటుపడింది

### -బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మనోహర్‌యాదవ్

**గజ్వేల్, మే 5 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో రోజురోజుకు అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడుతున్నాయని సిద్దిపేట జిల్లా బిజెవైఎం ఉపాధ్యక్షుడు దేవులపల్లి మనోహర్‌యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పాలకవర్గ సభ్యుల మధ్య పంపకాల గొడవ మున్సిపాలిటీకి శాపంగా మారిందని అన్నారు. చైర్మన్, పాలకవర్గ సభ్యుల అసమర్థతతో పెండింగ్‌లో ఉన్న పనులు ముందుకు సాగడంలేదన్నారు. మున్సిపాలిటీ కమిషనర్ సెలవులపై వెళ్లడంతో మున్సిపల్‌లో ఏమి జరుగుతుందో ప్రజలకు అర్థం కావడంలేదని, గజ్వేల్ పట్టణంలో కోటమైసమ్మ రోడ్డు పనులు ఇంత వరకు ముందుకు సాగడంలేదన్నారు. గల్లీలో ఉన్న రోడ్లన్నీ అద్వాన్నంగా మారిపోయాయని, సిఎం కెసిఆర్ గజ్వేల్ ఎమ్మెల్యేగా గెలిచి గజ్వేల్‌ను పట్టించుకోకపోవడం సరైందికాదన్నారు. అభివృద్ధిపై వెంటనే సమీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కార్యదర్శి కుడిక్యాల రాములు, బిజెపి అసెంబ్లీ కో-కన్వీనర్ ఎల్కంటి సురేష్, బిజెపి నాయకులు మన్నె శేఖర్, గుర్రం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### న్యాయమూర్తి శ్రావణి, యాదవ్

**సిద్దిపేట రూరల్, మే 5, ప్రభాతవార్త :**

అరోగ్యమే మహాభాగ్యం అని అరోగ్యం బాగుంటేనే అందరం బాగుంటామని అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రావణి యాదవ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కోర్టు అవరణలో లయన్స్‌క్లబ్, మెడికేర్ అసుపత్రి అధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని న్యాయమూర్తి ప్రారంభించి మాట్లాడారు. ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందిస్తున్న లయన్స్‌క్లబ్, మెడికేర్ అసుపత్రి సిబ్బందిని అభినందించారు. శిబిరంలో 300 మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి, న్యాయవాదులు రాజేష్, లక్ష్మీనారాయణ, బాబురావు,తిరుపతిరెడ్డి,జనారెడ్డి, ప్రసాద్, రాములు వైద్యులు అనంద్ రాజ్, తివిక్రమ్, కిషోర్, రాజేశం, పర్శరాం, లయన్స్‌క్లబ్ ఉపాధ్యక్షులు చింత భాస్కర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపేదే కంటి వెలుగు

**కోహెడ, మే 5, ప్రభాతవార్త :**

నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపేవే కంటి వెలుగు శిబిరాలని సర్పంచ్ పాము నాగేశ్వరి శ్రీకాంత్ అన్నారు. మండల పరిధిలోని తంగళ్లపల్లిలో సిఎం కెసిఅర్, అర్థిక,అరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు, హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్‌కుమార్ అదేశాల మేరకు శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని అమె ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలో 18 యేండ్లు నిండిన ప్రతి ఒక్కరూ శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. కంటి పరీక్షల అనంతరం కంటి అద్దాలు అవసరం ఉంటే వెంటనే ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపాడానికే సిఎం కెసిఅర్ ప్రవేశపెట్టిన పథకమే ఉచిత కంటి వెలుగు శిబిరాలు అన్నారు. కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు. ఐకెపి సిబ్బంది, కార్యదర్శి, గోపాల్‌రెడ్డి, దుర్గయ్య, స్వరూప, అనురాధశేఖర్, సంపత్, నారాయణరెడ్డి, రమేష్, తిరుపతి, రాజమౌళి, వేణుగోపాలస్వామి, శ్రీనివాస్‌రెడ్డి, సంపత్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, కిషన్, రాజేందర్, యాదయ్య, దమయంతి, ఇంద్రారాణి, స్వరూప, యాదమ్మ, రాణి, స్వప్న, లక్ష్మి,మమత, సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే సర్కారు లక్ష్యం

**నంగునూర్, మే 5, ప్రభాతవార్త :**

రైతు సంక్షేమమే సర్కారు లక్ష్యమని మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి, ఏఎంసి చైర్మన్ రాగుల సారయ్య, అయిల్‌ఫామ్ రైతు వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డిలు అన్నారు.మండల పరిధిలోని రాజగోపాల్‌పేట, వెంకటాపూర్, అంక్షాపూర్, రాంపూర్ గ్రామాల్లో ఐకెపి, పిఏసిఎస్‌ల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించి మాట్లాడారు. బిఅర్‌ఎస్ సర్కారు రైతు సర్కారు అన్నారు. రైతులు పండించిన ప్రతి వరి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేసి మద్దతు ధరలను చెల్లిస్తుందన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2060, కామన్ గ్రేడ్ ధాన్యానికి రూ.2040 మద్దతు ధర అందించడం జరుగుతుందన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతు ధరపొందాలన్నారు. కార ్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్లు కోల రమేష్‌గౌడ్, ఎల్లంకి మహిపాల్‌రెడ్డి, సర్పంచ్‌లు శ్రీనివాస్‌రెడ్డి, రాజేందర్,నాయకులు పర్శరాములు, రంగు రాజు, ఏపిఎం అంజనేయులు, సీసీలు పంగ లింగం, శ్రీనివాస్‌రెడ్డి, మల్లేశం, వివోఏలు విజయ్, గంగారాం, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాని ్న ప్రారంభిస్తున్న దృశ్యం





కేటీఆర్ కాన్వాయ్‌ని అడ్డుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

## కేటీఆర్ కాన్వాయ్‌ని అడ్డుకున్న కాంగ్రెస్ నాయకులు

**హుస్నాబాద్,మే5,ప్రభాతవార్త**

శుక్రవారం రోజున హుస్నాబాద్ పట్టణంలో పలు అభివృద్ధి పనులతో పాటు శంకుస్థాపన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఐటి,పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ కాన్వాయ్‌ని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పొంద్రాల దామోదర్,కోహెడ మండల అధ్యక్షుడు దూలం శ్రీనివాస్,హుస్నాబాద్ అధ్యక్షుడు శ్రీశైలం,ఉపాధ్యక్షుడు రాజు, కూన విశ్వతేజలు అడ్డుకున్నారు.అడ్డుకున్న నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

### అఖిల పక్ష నాయకుల ముందస్తు అరెస్టు

కేటీఆర్ హుస్నాబాద్ పర్యటన నేపథ్యంలో అఖిలపక్ష నాయకులను గురువారం రాత్రి నుండే పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.తమ నాయకుల అరెస్టుపై న్యాయపోరాటం చేస్తామని బిజెపి నాయకులు హౌజ్ ఫెడ్ మాజీ చైర్మెన్ బొమ్మ శ్రీరాంచక్రవర్తి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎవరూ కూడా అడ్డుకుంటామని చెప్పకున్నా నాయకులను భయభ్రాంతులకు గురి చేసి అరెస్టు చేయడం ఏంటని ప్రశ్నించారు.

## ఆలయాల్లో కాశీ జగద్గురువు పూజలు



బర్దీపూర్ దత్తగిరి ఆశ్రమంలో జ్యోతిర్లింగాలకు పూజలు చేస్తున్న కాశీ జగద్గురువు దృశ్యం

**ఝరాసంగం, మే 5, ప్రభాతవార్త:** కాశీ జగద్గురువు డాక్టర్ శ్రీశ్రీశ్రీ చంద్రశేఖర్ శివాచార్య మహాస్వామి పూర్ణిమ పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం మండల కేంద్రమైన ఝరాసంగంలోని శ్రీకేతకి సంగమేశ్వర, బర్దీపూర్ గ్రామంలోని శ్రీ దత్తగిరి ఆశ్రమాన్ని సందర్శించి ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న జగద్గురువకు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో అర్చకులు ఘన స్వాగతం పలికారు. దత్తగిరి ఆశ్రమంలో జ్యోతిర్లింగాలకు రుద్రాభిషేకం, మహా మంగళ హారతి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ 108 వైరాగ్య శిఖామణి అవదూతగిరి మహారాజ్, సిద్దేశ్వర స్వామి తదితరులు పాల్గొన్నారు.

### కేతికి ఆలయంలో జగద్గురువు పూజలు

మండల కేంద్రమైన ఝరాసంగంలోని శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయానికి శుక్రవారం పూర్ణిమ పర్వదినాన్ని పురస్కరించుకుని కాశీ జగద్గురువు డాక్టర్ డాక్టర్ శ్రీశ్రీశ్రీ చంద్రశేఖర్ శివాచార్య మహాస్వామి దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న జగద్గురువును ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయ ఆవరణలోని అమృతగుండంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆలయ గర్భగుడిలో పార్వతీ దేవి సమేత శ్రీ కేతకి సంగమేశ్వర స్వామికి అభిషేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంల ఆలయ కమిటి చైర్మన్ నీల వెంకటేశం, ఆయా పీఠాధిపతులు సోమేశ్వర శివాచార్యులు, అవదూతగిరి మహారాజ్, ధనసిరి వీరేశ్వర శివాచార్యులు, కేతకి ఆలయ అర్చకులు బసయ్యస్వామి, జి బసయ్యస్వామి, శివప్రసాద్‌స్వామి, సంతోష్‌కుమార్, మల్లికార్జున్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న నరోత్తం



ఈదులపల్లిలో విగ్రహ శిఖర ప్రతిష్టాపనలో పాల్గొన్న టిపిసిసి నేత నరోత్తం దృశ్యం

**ఝరాసంగం, మే 5, ప్రభాతవార్త:** మండలంలోని ఈదులపల్లి గ్రామంలో కొనసాగుతున్న విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యాక్రమాల్లో టిపిసిసి నేత వై నరోత్తం పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. గ్రామంలో కొనసాగుతున్న ఉత్సవాలకు తెలంగాణ వైదిక సలహా మండలి సభ్యులు ప్రొఫెసర్ డాక్టర్ మాంతయ్య సైతం హాజర య్యారు. ఉత్సవాలకు హాజరైన భక్తులకు జంగమయ్య గుట్ట మహా స్వామి శ్రీశ్రీశ్రీ 108 శివయోగి ఆనందాశ్రమము మైలారం పీఠాధి పతులు మహాయోగిని జగదీశ్వరి మాత హాజరై నరోత్తంను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు శంకర్‌పాటిల్, మాజీ సర్పంచ్ శేఖర్ పాటిల్, పెంటయ్య, సర్పంచ్ బస్వరాజ్, రాజు నాయక్, అశోక్ భూమ్‌రెడ్డి, చెంగల్ జైపాల్, కార్యక్రమం నిర్వాహకులు డాక్టర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కంటివెలుగు పథకం దేశానికే ఆదర్శం

### -ఎంపిపి కమ్లిమొత్యనాయక్, జడ్పీటిసి దశరథ్‌నాయక్

**కడ్తాల్,మే 5 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం అందత్వ నిర్మూలన కొరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్య క్రమంతో జీవితాలకు కొత్త వెలుగు లభిస్తుందని ఈ అవకాశాన్ని సదిననియోగపరచుకోవాలని ఎంపిపి కమ్లిమొత్యనాయక్, జడ్పీ టిసి దశరథ్‌నాయక్ అన్నారు. శుక్రవారం కడ్తాల్ మండలంలోని ఎక్కువయపల్లి గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని కడ్తాల్ ఎంపిపి కమ్లి మొత్యనాయక్, జడ్పీటిసి దశరథ్‌నాయక్, స్థానిక సర్పంచ్ రాము సుగుణ సాయిలుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కంటి వెలుగు కార్యక్రమం ఉత్సాహంగా కొన సాగుతుందని లక్షలాది మందికి తెలంగాణ ప్రభుత్వం కంటివె లుగు ద్వారా అత్యాధునిక పరికరాలను వినియోగించి నేత్ర పరీ క్షలు నిర్వహిస్తుందని తెలిపారు. కంటి వెలుగు శిబిరం ప్రతి గ్రా మంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి కమ్లిమొత్యనాయక్, జడ్పీటిసి దశరథ్ నాయక్‌లు సూచించారు. కార్యక్ర మంలో మండల రైతు సమన్వయ కన్వీనర్ జోగువీరయ్య, ఎం పిటిసి సభ్యురాలు ఉమావతి బుగ్గయ్యగౌడ్,వైద్య బృందం పాల్గొన్నారు.